## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 సంచిక : 43 బుధవారం, సెప్టెంబరు 11, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




## సుప్రీం మార్గదర్శకాల మేరకు.. బీసీ రిజర్వేషన్లను నిర్ధారించండి

### రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం..

### 3 నెలల సమయం కోరిన అడ్వొకేట్ జనరల్

హైదరాబాద్: వికాస్ కిషన్‌రావ్ గవాలీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు బీసీ రిజర్వేషన్లను నిర్ధారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. 'స్థానిక సంస్థల్లో ఓబీసీ రిజర్వేషన్ల అమలుపై అధ్యయనానికి రాజ్యాంగబద్ధమైన కమిషన్ ఏర్పాటు చేయాలి.. సామాజిక, రాజకీయ అంశాలు, వెనుకబాటుతనం లాంటి అంశాలను పరిశీలించి జనాభా నిష్పత్తికి అనుగుణంగా బీసీ రిజర్వేషన్లు నిర్ధారించాలి.. బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లన్నీ 50 శాతానికి మించకూడదు' అని వికాస్ కిషన్‌రావ్ గవాలీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో పేర్కొన్న ఈ మూడు సూత్రాలను తప్పకుండా పాటించాలని స్పష్టం చేసింది. దీన్ని అమలు చేసేందుకు మూడు నెలల సమయం కావాలని అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి కోరారు. దీంతో తదుపరి విచారణను 3 నెలలకు వాయిదా వేస్తూ, అప్పటిలోగా నివేదిక అందజేయాలని తేల్చిచెప్పింది. రాష్ట్రంలో బీసీల జనాభా వివరాలను సేకరించడానికి, సర్వేల నిర్వహణకు తెలంగాణ బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను

(మిగతా 2వ పేజీలో)

# అప్పులను పునర్వ్యవస్థీకరించాలి

**చెల్లింపు గడువు కాలాన్ని పెంచుకునేలా.. వడ్డీలు తగ్గించుకునేలా రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలి**

**16వ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వ వినతి.. పన్నుల్లో రాష్ట్రాల వాటాను 50 శాతానికి పెంచండి**

**జీఎస్‌డీపీ ఆధారంగా వాటాను నిర్ధారించండి..తలసరి ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకోవద్దు**

**వాటా నిర్ధారణలో జీఎస్‌డీపీకి 50% వెయిటేజీ కావాలి.. సీఎస్ఎస్‌ల రూపకల్పన బాధ్యతలను రాష్ట్రాలకివ్వండి**

**మాకు సహకరించండి.. మోదీకి సహకరిస్తాం.. ఆర్థిక సంఘంతో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రుల భేటీ**

హైదరాబాద్, సెప్టెంబరు 10 : తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. భారీ రుణభారం సవాల్‌గా మారిందని రాష్ట్ర ప్రభుత్వం 16వ కేంద్ర ఆర్థిక సంఘం దృష్టికి తీసుకెళ్లింది. గత ప్రభుత్వం పదేళ్లలో భారీగా అప్పులు చేసిందని, దీంతో రాష్ట్ర ఆదాయంలో అధిక భాగం ఆ అప్పులను తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సి వస్తోందని తెలిపింది. ఈ అప్పుల భారం రాష్ట్రంలో అభివృద్ధి పనులకు ఆటంకంగా పరిణమిస్తుందని పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా.. రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ అవసరాల కోసం తీసుకున్న అప్పులను పునర్వ్యవస్థీకరణ (రీస్ట్రక్చరింగ్) చేసుకునే అవకాశం కల్పించాలని ఆర్థిక సంఘాన్ని కోరింది. అప్పులకు వడ్డీలు తగ్గించుకునేందుకు వీలుగా చెల్లింపు గడువు కాలాన్ని పెంచుకునే అవకాశం ఇవ్వాలని, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేసింది. మంగళవారం 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అర్వింద్ పనగడియా ఆధ్వర్యంలోని బృందంతో ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీ చెల్లింపులు తదితర వివరాలను ఆర్థిక సంఘానికి తెలపడంతోపాటు కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని కోరారు. రాష్ట్రాల పన్నుల వాటాను తలసరి ఆదాయం ఆధారంగా కాకుండా జీఎసడీపీ ఆధారంగా నిర్ధారించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రాయోజిత పథకాల



(సీఎసఎసల)ను రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా ఆయా రాష్ట్రాలే రూపొందించుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున చేసిన విజ్ఞప్తుల వివరాలను డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మీడియాకు వివరించారు.


**రాష్ట్ర పురోగతిపై ప్రభావం..**

డిప్యూటీ సీఎం తెలిపిన వివరాల ప్రకారం.. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రాష్ట్ర అప్పు రూ.6.85 లక్షల కోట్లకు పైగా ఉందని ఆర్థిక సంఘానికి ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రంలోని ఉద్యోగుల జీత భత్యాలు, సర్వీసు పెన్షన్లకు ప్రతి నెలా రూ.5 వేల కోట్ల మేర వ్యయం చేస్తుంటే... అప్పుల అసలు, వడ్డీ చెల్లింపులకు రూ.5,200 కోట్ల వరకు వ్యయం చేయాల్సి వస్తుందని

(మిగతా 2వ పేజీలో)



## హైడ్రాకు పోలీస్‌స్టేషన్.. భారీగా సిబ్బంది కేటాయింపు



## ఆరు నెలలుగా జీతాలివ్వని సర్కార్

దవాఖానల విధుల బహిష్కరణకూ వెనుకాడం

మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ నేత నరసింహ

టీవీవీపీ దవాఖానల ఎదుట కార్మికుల ఆందోళన

ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలి: హరీశ్‌రావు



# ఏలేరు విలయం

**కాకినాడ జిల్లాలోని 62 గ్రామాలు జలదిగ్బంధం**

**నీట మునిగిన నివాసాలు**

**కాలువలకు గండ్లతో 45 వేల ఎకరాల్లో పంటలు ధ్వంసం**

**కొట్టుకుపోయిన కోళ్లఫారాలు.. ఇటుక బట్టీలు, గడ్డివాములు**

**పిఠాపురం-గొల్లప్రోలు హైవేపైకి భారీగా వరద.. రాకపోకలు బంద్**

ఏలేరుకు పోటెత్తిన వరదతో కాకినాడ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఉన్న 62 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఏలేరు రిజర్వాయరుకు అత్యంత భారీగా వరద వస్తుండడంతో వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు వదిలేస్తుండడంతో ముంపు అధికంగా ఉంది. దీంతో జిల్లాలో ప్రత్తిపాడు, పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లోని ఏడు మండలాలు నీటమునిగాయి. ఏకంగా 62 గ్రామాల్లో ఇళ్లు నీటమునిగి ప్రజలు విలవిల్లాడుతున్నారు. కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామానికి సమీపంలో ఏలేరు కాల్వకు గండి పడడంతో గ్రామం మొత్తం పీకల్లోతు వరదలో మునిగిపోయింది. ఇళ్లల్లో వస్తువులన్నీ వరదకు కొట్టుకుపోయాయి. ఎలక్ట్రానిక్ వస్తువులన్నీ బురదలో కూరుకుపోయాయి. దుస్తులు, వంటపాత్రలు సైతం కొట్టుకుపోయాయు. ఇలా అనేక గ్రామాలు వరదతో నీటమునిగాయి. ముంపు గ్రామాల్లో పాడిపశువులు కొట్టుకుపోతాయనే భయంతో చాలామంది పశువులను ఇళ్లలోకి తెచ్చుకుని కాపాడుకుంటున్నారు. విద్యుత్ కోతతో బిక్కుబిక్కుమని గడుపుతున్నారు. మంగళవారం నాటికి వరద మహోగ్రరూపం దాల్చింది. కాలువల సామర్థ్యం 10 వేల క్యూసెక్కులు కాగా,

(మిగతా 2వ పేజీలో)

## పది రోజుల తర్వాత కలెక్టరేట్ నుంచి ఉండవల్లి నివాసానికి సీఎం చంద్రబాబు




విజయవాడలో వరద బీభత్సం

కలెక్టరేట్ నుంచే కార్యకలాపాలు సాగించిన చంద్రబాబు

సాధారణ స్థితికి చేరుకున్న వరద పరిస్థితులు

## ప్రకాశం బ్యారేజిని కూల్చి లక్ష మందికి పైగా ప్రజలను చంపాలనేదే జగన్ లక్ష్యం: నారా లోకేశ్

ఇటీవల ప్రకాశం బ్యారేజి గేట్లను ఢీకొట్టిన బోట్లు

గతంలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోవడానికి కారణమయ్యారు లోకేశ్







## కేంద్రం ఇలాగేనా ప్రవర్తించేది?: షర్మిల

ఏపీలో వరదలు అతలాకుతలం చేశాయన్న షర్మిల

విజయవాడ రైల్వే డివిజన్ ద్వారా కేంద్రానికి రూ.6 వేల కోట్ల ఆదాయం వస్తోందని వెల్లడి

వరద బాధితులకు కేంద్రం కనీసం ఉచితంగా మంచినీరు కూడా ఇవ్వలేదని ఆగ్రహం

రైల్ నీర్ ప్లాంట్ విశాఖలోనే ఉందని వెల్లడి

## సుప్రీం మార్గదర్శకాల మేరకు..
# బీసీ రిజర్వేషన్లను నిర్ధారించండి

అధీకృత సంస్థగా ప్రభుత్వం గుర్తించడం రాజ్యాంగ వ్యతిరేకమని.. రాజ్యాంగ బద్ధమైన బీసీ కమిషన్ ఏర్పాటు చేసి రిజర్వేషన్లను నిర్ణయించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ సహా మరికొందరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయాలని కోరారు. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు మంగళవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరపున న్యాయవాదులు ధర్మేశ్ డీకే జైస్వాల్, శ్రీనివాస్ యాదవ్, కౌటూరు పవన్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్, కేంద్రం తరపున డీఎస్‌జీ గాడి ప్రవీణ్‌కుమార్ హాజరయ్యారు. వికాస్ కిషన్‌రావ్ గవాలీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల్లోని పేరా 13 అమలుపై వివరాలు తెలుసుకుని చెబుతామని గత విచారణ సందర్భంగా ఏజీ వెల్లడించారు. మంగళవారం విచారణ సందర్భంగా మూడు అంశాలు అమలు చేయడానికి ఎంత సమయం కావాలని ఏజీని ధర్మాసనం ప్రశ్నించింది. పూర్తి అధ్యయనానికి 3 నెలల సమయం కావాలని కోరడంతో అనుమతించిన ధర్మాసనం తదుపరి విచారణను వాయిదా వేసింది.

## హైడ్రాకు పోలీస్ స్టేషన్.. భారీగా సిబ్బంది కేటాయింపు

హైదరాబాద్: మహా నగరంలో చెరువుల సంరక్షణ, అక్రమ నిర్మాణాల కూల్చివేతలే లక్ష్యంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) దూసుకెళ్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా హైడ్రాకు భారీగా సిబ్బందిని కేటాయించింది. హైడ్రాకు 15 మంది సీఐ స్థాయి, 8 మంది ఏఎస్ఐ అధికారుల కేటాయించారు. పోలీస్‌స్టేషన్ ఏర్పాటునకు రంగం సిద్ధం చేశారు. ఈ మేరకు శాంతి భద్రతల అదనపు డీజీ మహేష్ భగవత్ ఉత్తర్వులు జారీ చేశారు. అక్రమదారులపై కేసులు, విచారణను ఈ సిబ్బంది ముమ్మరం చేయనున్నారు. అయితే పలుచోట్ల కూల్చివేతలను స్థానికులు అడ్డుకుంటున్నారు. హైడ్రా అధికారులపై తిరగబడుతూ వారి విధులకు ఆటంకం కలిగిస్తున్నారు.

## కేంద్రం ఇలాగేనా ప్రవర్తించేది?: షర్మిల

"కేంద్ర ప్రభుత్వానికి విజయవాడ రైల్వే డివిజన్ ద్వారా ఏడాది రూ.6 వేల కోట్ల ఆదాయం వస్తుంది. రైల్వే శాఖ సరఫరా చేసే 'రైల్ నీర్' (తాగునీరు) ప్లాంట్ మా విశాఖపట్నంలోనే ఉంది. మన విజయవాడ డివిజన్ ద్వారా ఇంత పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుంటే వరద బాధితులకు కనీసం మంచినీరు అందించడానికి కూడా కేంద్రం ముందుకు రావడంలేదు. వరద బాధితులకు రైల్ నీర్ వాటర్ బాటిళ్లు ఉచితంగా ఇవ్వాలని కాంగ్రెస్ తరపున నేను లేఖ రాసినా పట్టించుకోలేదు. సంవత్సరానికి రూ.6 వేల కోట్ల ఆదాయం అందిస్తున్న ప్రజలు ఇంతటి ఘోర విపత్తుతో తీవ్ర ఇబ్బందుల్లో ఉంటే మోదీ ప్రభుత్వం ఇంత కఠినంగా ఎలా ఉండగలుగుతోంది? రాష్ట్ర ప్రజల పట్ల కేంద్రం ఇంత దారుణ నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుంటే చంద్రబాబు ఇంకా మోదీకి ఎందుకు మద్దతు ఇస్తున్నట్టు?" అని షర్మిల విమర్శించారు. "చంద్రబాబు చిన్న పిల్లల దగ్గర కాదు డబ్బులు తీసుకోవాల్సింది. బీజేపీ నుంచి ముక్కుపిండి డబ్బులు తీసుకోవాలి. గత 10 ఏళ్ల నుంచి రాష్ట్రంలోని 25 మంది ఎంపీలు మోదీకి ఊడిగం చేశారు. ఇప్పుడు కూడా చేస్తున్నారు. చంద్రబాబు చిన్న పిల్లల దగ్గర డబ్బులు తీసుకోవడం పబ్లిసిటీ స్టంట్ మాత్రమే. చిన్న పిల్లల దగ్గర డబ్బులు తీసుకోవడం మాని బీజేపీ నుంచి రూ.10వేల కోట్లు తీసుకుని రావాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాను. మిత్రధర్మంలో ముచ్చట్లు కాదు, నిధులు కావాలి" అని షర్మిల స్పష్టం చేశారు.



## పది రోజుల తర్వాత కలెక్టరేట్ నుంచి ఉండవల్లి నివాసానికి సీఎం చంద్రబాబు

విజయవాడలో వరదలు సంభవించినప్పటి నుంచి జిల్లా కలెక్టరేట్ లోనే మకాం వేసిన సీఎం చంద్రబాబు... కలెక్టరేట్ నే తన కార్యాలయంగా చేసుకుని పాలన నిర్వహించారు. నిద్రాహారాలన్నీ బస్సులోనే కొనసాగించారు. వరద సహాయ చర్యల్లో ప్రతి అంశాన్ని పర్యవేక్షించిన సీఎం చంద్రబాబు 10 రోజుల తర్వాత తన నివాసానికి తిరిగి వచ్చారు. విజయవాడలోని జిల్లా కలెక్టరేట్ నుంచి బయల్దేరిన సీఎం చంద్రబాబు కొద్దిసేపటి కిందట ఉండవల్లిలోని నివాసానికి చేరుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో, ముఖ్యంగా విజయవాడలో వరద పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్నాయి. కాగా, వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు రేపటి నుంచి ఉత్తరాంధ్రలో పర్యటించనున్నారు.

## ప్రకాశం బ్యారేజిని కూల్చి లక్ష మందికి పైగా ప్రజలను చంపాలనేదే జగన్ లక్ష్యం: నారా లోకేశ్

**ఇటీవల ప్రకాశం బ్యారేజి గేట్లను ఢీకొట్టిన బోట్లు**

**గతంలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోవడానికి కారణమయ్యారన్న లోకేశ్**

**ఇప్పుడు మరో కుట్ర పన్నారని వెల్లడి**

**ప్లాన్ జగన్ ది... అమలు చేసింది తలశిల, నందిగం అని వివరణ**



ప్రకాశం బ్యారేజి గేట్లను బోట్లు ఢీకొట్టిన ఘటన పూర్తిగా రాజకీయ రంగు పులుముకుంది. ఈ బోట్లను వైసీపీ వాళ్లే కుట్రపూరితంగా వదిలారని టీడీపీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో, మంత్రి నారా లోకేశ్ కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రకాశం బ్యారేజిని కూల్చి లక్ష మందికి పైగా ప్రజలను చంపాలనేది జగన్ లక్ష్యమని ఆరోపించారు. "గత ప్రభుత్వ హయాంలో సైకో జగన్ తన ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యామ్ ను కొట్టుకుపోయేలా చేసి ప్రాణ నష్టానికి కారణమయ్యారు. 50 మందిని చంపేసి, ఐదు గ్రామాలను నామరూపాల్లేకుండా చేశారు. ఇప్పుడు ప్రకాశం బ్యారేజిని ఇనుప పడవలతో ఢీకొట్టి కూల్చాలన్ని కుట్ర చేశారు. విజయవాడతో పాటు పదుల సంఖ్యలో లంక గ్రామాలను నామరూపాల్లేకుండా చేయాలన్న సైకో జగన్ కుట్ర బయటపడింది. ప్రజలను జలసమాధి చేయాలన్న కుట్రకు ప్లాన్ చేసింది సైకో జగన్ అయితే... ఆ ప్రణాళికను అమలు చేసింది తలశిల రఘురాం, నందిగం సురేశ్" అంటూ నారా లోకేశ్ వివరించారు. తమ కుట్రలు బయటపడకుండా... వరద ముంపునకు కారణం ప్రభుత్వమే అంటూ సైకో జగన్ ముఠా విష ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

# అప్పులను పునర్వ్యవస్థీకరించాలి

వివరించింది. అప్పట్లో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ), రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్(ఆర్ఈసీ)ల నుంచి 11 శాతం, 11.5 శాతం వంటి అత్యధిక వడ్డీ రేట్లతో అప్పులు తెచ్చారని గుర్తు చేసింది. రుణాలు, వడ్డీ చెల్లింపులు ఇప్పుడు సక్రమంగా నిర్వహించకపోతే.. రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్రానికి తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరింది. ఇందుకోసం రుణాలను రీస్ట్రక్చర్ చేసే అవకాశమైనా ఇవ్వాలని, లేదా రాష్ట్రానికి అదనపు ఆర్థిక సహాయమైనా అందించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

**తలసరి ఆదాయం ఆధారంగా వాటాతో అన్యాయం**

రాష్ట్రాల జనాభా, తలసరి ఆదాయాల ఆధారంగా కాకుండా... రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) ఆధారంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను నిర్ధారించాలని ఆర్థిక సంఘాన్ని ప్రభుత్వం కోరింది. తలసరి ఆదాయం, జనాభా ఆధారంగా వాటాను నిర్ధారించడం వల్ల తెలంగాణ వంటి ప్రగతిశీల రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందని ప్రభుత్వం తెలిపింది. జనాభాను నియంత్రిస్తూ జీఎస్‌డీపీని పెంచుకుంటున్న రాష్ట్రాలకు ప్రస్తుత విధానం ప్రతిబంధకంగా మారిందని ఆక్షేపించింది. తెలంగాణ రాష్ట్రంలో మొదటి నుంచి జనాభాను నియంత్రిస్తున్నామని, తద్వారా జనాభా తగ్గిపోయి, తక్కువ వాటా వస్తోందని తెలిపింది. ఎలాంటి జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రం అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని, ఈ విధానం సరికాదని ఆక్షేపించింది. ఒక రాష్ట్రంలోని జిల్లాల వారీగా చూసినా... తలసరి ఆదాయంలో భారీ అంతరం ఉందని పేర్కొంది. ఉదాహరణకు తెలంగాణలోని రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల తలసరి ఆదాయం చాలా ఎక్కువగా ఉండగా, వికారాబాద్ వంటి జిల్లాల తలసరి ఆదాయం చాలా తక్కువగా ఉంటుందని గుర్తు చేసింది. ఇలాంటి ఆర్థిక అసమానతల దృష్ట్యా.. తలసరి ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకోవద్దని కోరింది. కేవలం తలసరి ఆదాయంతో రాష్ట్రాల శ్రేయస్సును కొలవడం వల్ల రాష్ట్రంలోని ఆర్థిక అసమానతలు తొలగిపోవని పేర్కొంది. తెలంగాణ, హరియాణా వంటి రాష్ట్రాలు అత్యధిక జీఎస్‌డీపీని సాధిస్తూ 'స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ)'కి ఎక్కువ మొత్తం భాగస్వామ్యం అందిస్తున్నాయని చెప్పింది. దేశంలో తెలంగాణ జనాభా 3 శాతం ఉండగా... జీడీపీకి రాష్ట్రం అందించే జీఎస్‌డీపీ వాటా 5.1 శాతంగా ఉందని ప్రభుత్వం గుర్తు చేసింది.

**జీఎస్‌డీపీతో పెట్టుబడులు..**


జీఎస్‌డీపీ ఎక్కువగా ఉంటే... రాష్ట్రాలు పెట్టుబడులను ఆకర్షించవచ్చని, ఉద్యోగాలను సృష్టించవచ్చని, అంతిమంగా జాతీయ ఆర్థిక వ్యవస్థకు దోహదపడవచ్చని ఆర్థిక సంఘానికి ప్రభుత్వం వివరించింది. పైగా ఈ విధానం రాష్ట్రాల మధ్య మరింత పోటీ పెంచుతుందని, సమతుల అభివృద్ధికి బాటలు వేస్తుందని పేర్కొంది. 2027-28 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలనే భారతదేశ లక్ష్యంతో ఇది సరితూగుతుందని విశ్వసిస్తున్నామని తెలిపింది. రైతు భరోసా, వ్యవసాయ రుణాల మాఫీ, ఆహార సబ్సిడీలు వంటి కార్యక్రమాలు బలహీన వర్గాలకు ఆర్థిక స్థిరత్వాన్ని, సామాజిక భద్రతను కలిగిస్తాయని, ఇలాంటి వాటికి 'ఉచితాలు' అని ముద్ర వేసి, పన్నుల వాటా నిర్ధారణ సందర్భంలో పరిగణనలోకి తీసుకోవద్దని కోరింది. వీటిని ప్రజల సంక్షేమానికి అవసరమైన పెట్టుబడులుగా గుర్తించాలని తెలిపింది. పన్నుల వాటాను నిర్ధారించే సందర్భంలో జీఎస్‌డీపీకి 50 శాతం వెయిటేజీ ఇవ్వాలని కోరింది.

**రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా సీఎస్ఎస్‌లు**

కేంద్ర ప్రాయోజిత పథకాలు (సీఎస్ఎస్‌లు) రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. వీటిని రాష్ట్రాలే రూపొందించుకుని, కేంద్రానికి సిఫారసు చేసేలా వెసులుబాటు కల్పించాలని కోరింది. ఒక్కో రాష్ట్రానికి సంబంధించి భౌగోళిక, ఆర్థిక, సామాజిక అవసరాలు ఒక్కో రకంగా ఉంటాయని, కానీ.. కేంద్ర ప్రభుత్వం రూపొందించే సీఎస్ఎస్‌లు కొన్ని రాష్ట్రాలకు నిష్ప్రయోజనంగా మారుతున్నాయని తెలిపింది. దీంతో అవసరంలేని పథకాల వల్ల కొన్ని రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందని పేర్కొంది. ఈ సీఎస్ఎస్‌ల కింద విధించే షరతులు కూడా కొన్ని రాష్ట్రాలకు ప్రతిబంధకంగా మారుతున్నాయని చెప్పింది. ప్రస్తుతం సీఎస్ఎస్‌ల కింద కేంద్ర, రాష్ట్రాల వాటా 60:40 శాతాలుగా ఉన్నాయని, ఇదే విధానాన్ని అమలు చేసినా తమకు అభ్యంతరం లేదని, కానీ.. సీఎస్ఎస్‌ల రూపకల్పన బాధ్యతలను రాష్ట్రాలకు అప్పగించాలని కోరింది. దీంతోపాటు కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు ప్రస్తుతం ఇస్తున్న 41 శాతం వాటాను 50 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. కేంద్ర ప్రభుత్వం రోడ్డు సెస్, ఎడ్యుకేషన్ సెస్ వంటి వాటిని అమలు చేస్తుండడంతో దేశ స్థూల పన్ను ఆదాయం తగ్గిపోతోందని, దీంతో రాష్ట్రాలకు 41 శాతం మేర రావాల్సిన నిధులు... 31 శాతానికి తగ్గిపోయాయని పేర్కొంది. 15వ ఆర్థిక సంఘం సూచించిన 41 శాతం మేర నిధులు ఇవ్వకపోవడం వల్ల రాష్ట్రాల్లో సంక్షేమ కార్యక్రమాల అమలు, మౌలిక సదుపాయాల కల్పనలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపింది. రాష్ట్రంలో పలురకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్రానికి నిధులను పెంచే సందర్భంలో వీటిని పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలనే డిమాండ్‌ను కేంద్రం నెరవేర్చితే... దేశాన్ని 5 ట్రిలి యన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామని పేర్కొంది. తెలంగాణను ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని, దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో తమ వంతు బాధ్యతను నేరవేరుస్తామని తెలిపింది. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అధికారులు పాల్గొన్నారు.

# ఆరు నెలలుగా జీతాలివ్వని సర్కార్

**దవాఖానల విధుల బహిష్కరణకూ వెనుకాడం**
**మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ నేత నరసింహ**
**టీవీవీపీ దవాఖానల ఎదుట కార్మికుల ఆందోళన**
**ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలి: హరీశ్‌రావు**



హైదరాబాద్, సెప్టెంబర్ 10 : టీవీవీపీ దవాఖానల్లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, ఇప్పటికైనా వేతనాలు చెల్లించకుంటే విధులను బహిష్కరించడానికి కూడా వెనుకాడబోమని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ హెచ్చరించారు. ఏరియా దవాఖానలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ కార్మికులు మంగళవారం దవాఖానల ఎదుట గంటపాటు ధర్నా నిర్వహించారు. తమకు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని టీవీవీపీ దవాఖానల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఆవేదన వ్యక్తంచేశారు. హైదరాబాద్ కింగ్ కోఠిలో జరిగిన ధర్నాలో నరసింహ పాల్గొని మాట్లాడారు. కొన్ని దవాఖానల్లో నాలుగు నెలలుగా, మరికొన్ని దవాఖానల్లో ఆరు నెలలుగా సిబ్బందికి జీతాలు అందలేదని తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి టీవీవీపీ దవాఖానలకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేయలేదని చెప్పారు. జీతాలు అందక కార్మికులు అవస్థలు పడుతున్నారని, వారి కుటుంబాలు పస్తులు ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టీవీవీపీ కమిషనర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసినా స్పందన రావడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఒకవైపు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని చెప్తున్నా, కార్మికులు ఆరేడు నెలలుగా పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. ప్రస్తుత సీజనల్ వ్యాధులు, వర్షాలను దృష్టిలో పెట్టుకొని గంటపాటు మాత్రమే ధర్నాలు చేస్తున్నామని, సమస్య పరిష్కారం కాకపోతే విధులనే బహిష్కరిస్తామని హెచ్చరించారు.

**దవాఖానల నిర్వహణను గాలికొదిలిన సర్కారు: హరీశ్‌రావు**

దవాఖానల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం గాలికొదిలిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. విషజ్వరాలు విజృంభించి రోగులతో దవాఖానలు కికిరిసిపోతున్నా, నిధులు విడుదల చేయకుండా చోద్యం చూస్తున్నదని ధ్వజమెత్తారు. టీవీవీపీ దవాఖానల్లోని శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. తక్షణమే వారికి పెండింగ్ వేతనాలను చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్టు చెప్పుకునే ముఖ్యమంత్రికి వీరి వెతలు కనిపించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. సిబ్బంది ఎన్నిసార్లు నిరసనలు తెలిపినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని, వారి గోడును పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జీతాలు చెల్లించాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఏలేరు విలయం



32 వేల క్యూసెక్కులకు మించి వరద పారుతుండడంతో ఏడు మండలాల్లో 26 చోట్ల గండ్లు పడ్డాయి. దీంతో వరద నీరు మొత్తం 45 వేల ఎకరాలకు పైగా ముంచేసింది. జిల్లాలో ఈ ఏడు మండలాల్లో ఎక్కడ చూసినా వరి చేలు నదులను తలపిస్తున్నాయి. వీటిపైన ఆరడుగులకు మించి వరద ప్రవహిస్తుండంతో నష్టం భారీగా ఉంది.

**తీవ్ర నష్టం**

వరద ఉధృతానికి సామర్లకోట-ప్రత్తిపాడు, పిఠాపురం-సామర్లకోట, కిర్లంపూడి-దివిలి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చేలల్లో ఉన్న ఇటుకబట్టీలు, బెల్లం క్రషర్లు, కోళ్లఫారాలు కొట్టుకుపోయాయి. హొటళ్లు, దాబాలు, గోదాముల్లోకి వరద వచ్చేసింది. ఏలేరు వరదతో పిఠాపురం నియోజకవర్గం అతలాకుతలంగా మారింది. గొల్లప్రోలు, ఏలేరు వరదకు సుద్దగడ్డ వరద కూడా తోడవడంతో వరద నష్టం తీవ్రంగా ఉంది. ఈ ఒక్క మండలంలోనే 8,500 ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. 216 జాతీయ రహదారి వెంబడి చేలన్నీ భారీ నదులను తలపిస్తున్నాయి. ఏలేరు కాలువకు అత్యధికంగా గొల్లప్రోలు మండలంలో 6 చోట్ల గండ్లు పడ్డాయి. పది గ్రామాలు నీటమునిగాయి. పిఠాపురం మండలంలో ఏలేరు కాలువకు 9 చోట్ల గండ్లు పడడంతో 14 వేల ఎకరాల్లో వరి, ఇతర పంటలు మునిగిపోయాయి. వరద నీరు ప్రధాన రహదారులపైకి వచ్చేయడంతో ఏడింటిని మూసేశారు. 15 గ్రామాలు వరదలో చిక్కుకున్నాయి. కిర్లంపూడి మండలంలో ఏలేరు కాలువకు మొత్తం పదిచోట్ల భారీ గండ్లు పడ్డంతో 16వేల ఎకరాల్లో వరి, ఇతర వాణిజ్య పంటలు పూర్తిగా వరదలో మునిగిపోయాయి. కాలువలకు గండ్లు పడ్డంతో మొత్తం 21 గ్రామాల్లో వరద చేరిపోయింది. పిఠాపురం నుంచి గొల్లప్రోలు వెళ్లే దారిలో రాపర్తి నుంచి టోల్‌గేట్ వరకు వరద జాతీయ రహదారిపైకి వచ్చేసింది. ఉదయం మోకాల్లోతులో ఉండే వరద సాయంత్రానికి ఆరు అడుగులకు చేరిపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో పోలీసులు ఒకవైపు రాకపోకలను నిలిపివేశారు. గొల్లప్రోలు, పిఠాపురం శివారు ప్రాంతాల్లోని అనేక కాలనీలను మంగళవారం రాత్రి వరద ముంచేయడంతో బాధితులు ఆకలితో అలమటించారు. ఇళ్లలోకి నీరు వచ్చేయడంతో బయటకు వచ్చే మార్గం లేక అటు సాయం చేసేవారు లేక ఇబ్బందులు పడ్డారు. ఏలేరు వరద సహాయక చర్యలపై సైనిక బలగాలు దృష్టి సారించాయి. కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కాండ్రకోట తదితర గ్రామాలకు వరద ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో సహాయక చర్యలు చేపట్టనున్నాయి. చుట్టుపక్కల ఉన్న 500 కుటుంబాలు ఏలేరు వరద కారణంగా ప్రమాదకర స్థితిలో ఉన్న నేపథ్యంలో సైనిక బలగాలు పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నాయి. ఏదైనా ప్రమాదకర పరిస్థితులు ఏర్పడితే చర్యలు చేపట్టేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్, బోట్ అసాల్ట్ యూనిట్లను కూడా సిద్ధం చేశారు.

**ప్రమాదకరంగా ఏలేరు**

ఎగువప్రాంతాల నుంచి వరద నీరు అధికంగా వస్తుండడంతో ఏలేశ్వరంలోని ఏలేరు ప్రాజెక్టు పరిస్థితి ప్రమాదకరంగానే ఉంది. మంగళవారం రిజర్వాయర్‌లో 86.56 మీటర్ల నీటిమట్టానికిగాను 85.60 మీటర్ల మేరకు నీరు ఉంది. రాత్రి 10 గంటలకు ఏలేరు రిజర్వాయర్‌లోకి ఇన్‌ఫ్లో 18,102 క్యూసెక్కులుగా ఉండగా.. 18,360 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం..! న్యూస్





## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కలిగి ఉండాలి.

### -ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి.

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట :సెప్టెంబర్ 10:చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని,ఐలమ్మ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి అన్నారు. మంగళవారం పాత బస్టాండ్ వద్ద చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి ని పురస్కరించుకుని రజక సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొట్నాక తిరుపతి మాట్లాడుతూ..... చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పోరాటం చేసిన గొప్ప మహానుభావురాలని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రజకుల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయించే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. అనంతరం పట్టణ రజక సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ..... ఐలమ్మ రజా కార్ల పాలనకు వ్యతిరేకంగా పోరాడి అందర్నీ చైతన్యపరిచి తమ హక్కులను సాధించేవరకు పాటుపడడం జరిగిందని అన్నారు. రజకులందరూ ఒక్క త్రాటిపై నిలిచి అభివృద్ధికి బాటలు వేయలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆరీఫ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్, రజక సంఘం పట్టణ, మండల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కూడలి దగ్గర వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని రజక సంఘం సోదర సోదరీమణులు ఘనంగా నిర్వహించారు.

కొడంగల్ మండల్ సెప్టెంబర్ 10 జనసముద్రం న్యూస్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఐలమ్మ కు నివాళులు అర్పించారు ఇట్టి కార్యక్రమంలో చాకలి ఐలమ్మ సేవలను అనగా రజాకారులకు వ్యతిరేకంగా దొరల పాలనకు వ్యతిరేకంగా దేశ్ముకులకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వనిత అని భూమికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆమె తన కుటుంబము నశించిన పట్టు వదలకుండా భూస్వామ్య వ్యవస్థను వ్యతిరేకించిన వీరవనిత అని రాధాకృష్ణ చంద్రప్ప సారు పట్టణ అధ్యక్షులు ముత్యప్ప ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి రవి ఉపాధ్యక్షురాలు వెంకటమ్మ హస్నాబాద్ వెంకటయ్య తుంకిమెట్ల అంజయ్య ఆర్ శంకర్ శ్రీను నాగరాజు మహేష్ అంజి రఘు విష్ణు తేజ నరేందర్ బాలమణి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు యు రమేష్ బాబు ఉద్యమకారుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు స్థానికంగా ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పాలని ట్యాంక్ బండ్ పై వీరవనిత ఐలమ్మ విగ్రహాన్ని ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయాలని సామూహికంగా కోరారు

## సైదాపూర్ ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపిన చల్లురి రాజు




జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10 సైదాపూర్:

సైదాపూర్ మండలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి ని సైదాపూర్ మండలం లీగల్ సెల్ వాలంటీర్ చాల్లూరి రాజు మరియు సందేల వెంకన్న మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి మాట్లాడుతూ సైదాపూర్ మండల ప్రజలకు మరియు న్యాయ సహాయం కోసం ఉచిత న్యాయ సలహాల కోసం లీగల్ అడ్వైజర్ గాని ప్యానెల్ అడ్వకేట్ ని, లీగల్ సెల్ పారా లీగల్ వాలెంటీర్ (పి ఎల్ వి)ని సంప్రదించిన వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మా సేవలు పొంది న్యాయం చేకూరుస్తామని.సైదాపూర్ గ్రామ ప్రజలకు శాంతి భద్రతలకు భంగం కలగకుండా మా యొక్క సేవలు మండల ప్రజలు వినియోగించు కొని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలంతా కూడా మాకు సహకరించాల్సిందిగా కోరారు..



## నాగర్ల రఘునాథ్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువ కప్పుకున్నా తెరాస నాయకులు

జనసముద్రం సెప్టెంబర్ 10 వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామంలో తెరాస పార్టీ నాయకులు వరుసగా (భారీగా) కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగర్ల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి తెరాస నాయకులు, అప్పారాల వెంకటయ్య, జుర్రు చిన్న బొజ్జన, జుర్రు రాఘవేంద్ర, జుర్రు కురుమయ్య, సాకాలి చంద్రయ్య, నాగర్ల రఘు నాథ్ రెడ్డి గారు కాంగ్రెస్ కండువ కప్పి సాదాహరణంగా ఆహ్వానించారు, ఈ తరుణనంలో నాగర్ల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రోజు రోజుకు గ్రామంలో తెరాస పార్టీ లేకుండా పోవడం ఖాయం అన్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మీద బాధ్యత పెరింగింది, ఎట్టిపరిస్థితిలో అయన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు 24ఐ7 ఉన్నాం నిరంతరం కూడా ఉంటాం అన్ని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో పుల్గర్ చర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు, గుర్క కురుమయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు బర్కాలి వెంకటేశ్వర్లు, కొట్టి రెడ్డి, నరసింహరెడ్డి, రాంచంద్రయ్య, నిరంజన్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# సేవామార్గంలో 'మద్దుల' అడుగులు

**- ప్రజాసేవకే ప్రశాంత్ ప్రథమ ప్రాధాన్యత**

**- శక్తి మేరకు ఊరి బాగు కోసం పనులు**

**- సమస్యల పరిష్కారానికి ముందుకొస్తూ.. తన వంతుగా కృషి**

**- రెండు పదుల వయసులోనే సమాజశ్రేయస్సు కోసం ఆలోచన**

జనసముద్రం న్యూస్ వీణవంక సెప్టెంబర్ 10: కరోనా విపత్కర పరిస్థితుల్లో నిత్యావసర వస్తువుల అందజేత నుంచి మొదలుకుని సీజనల్ డిసీజెస్ నేపథ్యంలో ఇటీవల ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు వరకు తన వంతుగా పలు కార్యక్రమాలు చేపట్టారు ఆ యువకుడు. ఉన్న ఊరికి సేవ చేయడంలో ముందుంటున్న సదరు యువకుడు గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఆ యువకుడు వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన మద్దుల ప్రశాంత్ పటేల్..రెండు పదుల వయసులోనే తోచినంతలో గ్రామం బాగుండాలనే ఆలోచనతో తన వంతుగా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రస్తుత సమాజంలో సామాజిక స్పృహతో ఉండటం గొప్ప విషయమే అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఉరుకుల పరుగుల జీవనంలో.. స్వార్థపూరిత ప్రపంచంలో తమ మేలు, అభివృద్ధి కోసం మాత్రమే ఆలోచనలు, పనులు చేస్తుంటారు. అలాంటి పరిస్థితుల్లో తనతో పాటు తన ఊరు బాగుండాలని ఆలోచనతో తన శక్తి మేరకు ప్రశాంత్ మద్దుల పలు పనులు చేస్తున్నారు. ఉన్న ఊరికి సేవ చేయడమంటే కన్నతల్లికి సేవ చేయడమనే భావనతో ప్రశాంత్.. ఆది నుంచి ప్రజాసేవలో ముందుంటున్నారు. కరోనా కష్టకాలంలో నిత్యావసరాల అంజేతప్రపంచాన్నే గడగడలాడించి.. అతలాకుతలం చేసిన కొవిడ్ విపత్కర పరిస్థితుల్లో ఊరు, ప్రజల శ్రేయస్సు కోసం ప్రశాంత్ పటేల్ మద్దుల..నాడు పలువురికి నిత్యావసర వస్తువులను అందజేశారు. తన సొంత ఖర్చుతో సామగ్రి అందజేయడానికి ముందుకొచ్చి శభాష్ అనిపించుకున్నారు. దానితో పాటు గ్రామంలో చనిపోయిన పేదవారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి..పలు కుటుంబాలకు అండగా నిలిచారు. సేవాగుణాన్ని చాటుకున్న ప్రశాంత్"మానవసేవ–మాధవసేవ" అని మాటల్లో చెప్పకుండా ఆచరణలో చేసి చూపించారు.. చూపిస్తున్నారు ప్రశాంత్ మద్దుల. లస్మక్కపల్లి గ్రామ పరిధిలో ప్రజల కోసం ఇటీవల సీజనల్ డిసీజెస్ నేపథ్యంలో 'ఉచిత వైద్య శిబిరం' ఏర్పాటు చేశారు. సుమారు 200 మందికి పైగా గ్రామస్తులు ఈ హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు. 'ఆదిత్య ఆస్పత్రి' వారి సహకారంతో గ్రామస్తుల కోసం



హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి సక్సెస్ చేసిన ప్రశాంత్‌ను ఊరి ప్రజలు అభినందిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి మద్దుల ప్రశాంత్ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి గళం వినిపిస్తున్నారు. ఈ క్రమంలోనే తన శక్తి మేరకు కొన్ని పనులు సైతం చేస్తుండటం విశేషం. లస్మక్కపల్లి చెక్ డ్యామ్ కు మరమ్మతులు చేసి..నీటి వృథాను అరికట్టాలని ప్రశాంత్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లారు. వర్షాల నేపథ్యంలో దారికి అడ్డుగా ఉన్న భారీ చెట్లు తొలగించేందుకు ప్రశాంత్ ముందుకొచ్చి.. తన సొంత ఖర్చుతో వాటిని క్లియర్ చేశారు. లస్మక్కపల్లి– నర్సింగాపూర్ ప్రధాన రహదారిపై రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు రోడ్డుకు ఆనుకుని ఇబ్బందికరంగా మారిన క్రమంలో..ప్రశాంత్ జేసీబీ సాయంతో వాటిని తొలగించారు. ప్రధాన రహదారిపై రోడ్డు బురదమయంగా మారడంతో..మొరం పోయించారు. స్వయంగా ఆయనే పారతో మొరం చదును చేసి రోడ్డు బాగు చేశారు. రెండు పదుల వయసులోనే నలుగురికి ఉపయగోపడే పనులు చేస్తూ 'సేవా మార్గంలో ప్రశాంత్' ముందుకు సాగుతుండటం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ.. ఆయన్ను అభినందిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నాయకుడిగా పలు విషయాలను హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ దృష్టికి తీసుకెళ్తూనే.. పలు పనులు ఆయన శక్తి మేరకు ప్రశాంత్ చేస్తుండటం అభినందనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సమస్యలను గుర్తిస్తూ.. పరిష్కారానికి ముందుకు సాగుతున్న ప్రశాంత్.. భవిష్యత్తులో యువ నాయకుడిగా మరింత ముందుకు సాగాలని, ఉన్నతస్థాయికి ఎదగాలని ఊరి ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



## చాకలి ఐలమ్మ 39 వర్ధంతి ఘనంగా నివాళులు

జనసముద్రం జిల్లా ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య గారి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి ఘనంగానిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీరాజ్ జిల్లా అడిషనల్ కలెక్టర్ గంగాధర్ రెవెన్యూ జిల్లా అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోమ్ జిల్లా అధికారులు పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిందని వారి పోరాటం తెలంగాణ ప్రజలకు ఎంతగానో ఉపకరించిందని భూస్వాములు దొరలను గడగడలాడించి పేద రైతు కూలీలను కాపాడి రజాకార్లను తరిమికొట్టిన దీరవనితని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికారులు మందడుగు ఉపేందర్రెడ్డి ఏవో జగన్ డి ఆర్ డి ఏ పి డి నాగిరెడ్డి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్ రజక సంఘాల జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్ జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శివకుమార్ రజక సంఘాల రాష్ట్ర మహిళా కన్వీనర్ రత్నపురం పద్మ రజక సంఘాల జిల్లా కార్యదర్శి మరి కుక్కుల శ్రీనివాస్ మరియు జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.





## రైతుల రెండు లక్షలపూర్తి రుణమాఫీ అమలు చేయాలి

### -భారతీయ జనతా పార్టీ జన్నారం మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 10ప్రభుత్వము రైతులకు హామీ ఇచ్చిన రెండు లక్షలరుణమాఫీ పూర్తిస్థాయిలో రాష్ట్రంలో రైతులకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జన్నారం మండల బీజేపీ కిషన్ మోర్చా ఆధ్వర్యంలో దీక్ష చేస్తూ నిరసన తెలియజేస్తున్న ఈ కార్యక్రమంలో మండల నాయకులుమండల అధ్యక్షులు .మధు సూదన్ రావు కిసాన్ మోర్చా అధ్యక్షుడు బెడద గోపాల్ప్రధాన కార్యదర్శిలు ఎరుకల రమేష్ గౌడ్, బురగడ్డ జగన్,ఎస్టీ మోర్చా జిల్లా మండల అధ్యక్షులు, బద్రినాయక్ /బోడ తిరుపతిజిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య ,సహాయ కార్యదర్శి, అప్పల జలపతిమాజీ, అధ్యక్షులు, వీరచారి గోలి చందు,మండల ఉపాధ్యాయులు అల్లం సూరేష్,మరియు మండల కార్యకర్తలు వెయికండ్ల రవి, బుక్య సంతోష్ నాయక్,కనకయ్య గౌడ్,రాజునాయక్, మాల్యాల మహేష్, లక్ష్మీరాజం, ప్రేమ్ సింగ్, సందవేని పవన్ ,కందుల రమేష్,గంగాధర్ గౌడ్,మూదేళ్ల శంకర్

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ:

### -భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ)



జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ సెప్టెంబర్ 10:

ప్రజలకు భూమి, భుక్తిని అందించేందుకు చాకలి ఐలమ్మ పోరాడారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామారపు వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం హుజురాబాద్ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ఐలమ్మ సాగించిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయ కం కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ భూ స్వామ్య దౌర్జన్యాలు, హత్యాకాండలకు ఎదురొడ్డి పోరా డిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు దోపిడీ పాలన నిర్మూలనకు, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి చివరకు తన ప్రాణాలనే అర్పించిన గొప్ప వ్యక్తి అన్నారు. నేటి మహిళా లోకం ఐలమ్మ గారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను పోరాట స్ఫూర్తిని పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బోడ్డు రాజు ,మండల నాయకులు గారిగే రాములు, అనుదీప్ ,సాయి చందు ,పాల్గొన్నారు



## చాకలి ( చిట్యాల ) ఐలమ్మ 39 వ ఘనంగా వర్ధంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో పోచంపల్లి చౌరస్తా వద్ద భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం,తెలంగాణ ప్రజా తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక,తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల )ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు తెలంగాణ రజక రిజర్వేషన్ మండల కన్వినర్ గొలనుకొండ శేఖర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీబీనగర్ మాజీ ఎంపీటీసీ – 2 గోలి నరేందర్ రెడ్డి,మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మాజీ ఉపసర్పంచ్ ఎండి దస్తగిరి,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి సౌత్ జోన్ కన్వినర్ గొలనుకొండ భాస్కర్,జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల బాలరాజ్,మండల మాజీ అధ్యక్షులు అశోక్ ,మండల కార్యదర్శి గొలనుకొండ శ్రీహరి,గోరుకంటి నరేష్,మహేష్,గొలనుకొండ బాల రాజ్ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.



## రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి.

కొడంగల్ మండల సెప్టెంబర్ 10 జనసముద్రం న్యూస్."సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి" భారత కమ్యూనిస్టు పార్టీ కోడంగల్ నియోజకవర్గ కార్యదర్శి మహమూద్. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను కొడంగల్ నియోజకవర్గ కార్యాలయంలో తేదీ 11వ నవంబర్ నుండి 17వ నవంబర్ వరకు జరుగును. ఇట్టి కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్యదర్శులు కౌన్సిల్ సభ్యులు కార్యవర్గ సభ్యులు హాజరు కావలసిందిగా కోరడమైనది. భారత కమ్యూనిస్టు పార్టీ కొడంగల్ జిల్లా వికారాబాద్.



## పుల్గర్'చర్ల గ్రామంలో ఎసి కాలనీకి మోరికి కాలువ పరిశీలన

జనసముద్రం సెప్టెంబర్ 10

వీపనగండ్ల మండలం పుల్గర్'చర్ల గ్రామంలోని ఇటీవలే RNB మెయిన్ రోడ్ పూర్తి అయింది ఇట్టి రోడ్'కు ఇరువైపులా మోరికాలువ వస్తుంది RNB మెయిన్ రోడ్ అనుకోని ఉన్న ఎసి కాలనిలోని కొన్ని గల్లీలో వర్షపు మరియు మురికి నీరు గల్లీలో నిల్వ ఉండడం వలన, విష జ్వరాలు, వచ్చే ఆకాశం ఉన్నాందున ఎసి కాలుని యువ నాయకులు అందరు కలిసి, నాగర్ల రఘునాథ్ రెడ్డి రెడ్డి దృష్టికి తీసుకెలాగా, తక్షణమే గ్రామ పంచాయితీ నాగరాజు, మరియు కారోబార్ నాగరాజును ఎసి కాలనిలో మురికి మరియు వర్షపు నీరు నిల్వ ఉండే ఎ కాలనిలో మోరికాలువ అవసరం ఉందో పరిశీలించి, ఎక్కడ కూడా కాలనిలో రోడ్ మీదకు మురికి నీరు రాకుంకుండా ఇంకుడు గుంతలు, ఎంతమేర అవసరమో పరిశీలించమన్నారు. ఇట్టి కార్యక్రమనికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కరెంట్ మహేష్, బీమయ్య, రాముడు, నరసింహ(ధాని), గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## వీరనారి ఐలమ్మకు విప్లవ జోహార్లు

### -జిల్లా కార్యదర్శి ( ఐద్వా) బట్టుపల్లి అనురాధ

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:-తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ 39 వ వర్థంతి తిరందాసు గోపి హాల్లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ చమటమాది,చేను మాది,పంట మాది,ఫలం మాది మా బతుకులపై మీ పెత్తనం ఏంది?అని దోపిడీ దొరలకు ఎదురు తిరిగి వీర వనితగా నిలిచిన మన ఐలమ్మ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకం అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,దొరలకు,దేశముకులకు వ్యతిరేకంగా పోరాడింది.ఐలమ్మది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం చాకలి కులవృత్తి వారికి ఆధారం.విస్నూర్,దేశ్ముఖ్,రజాకారుల అరాచకాలపై ఎర్ర జెండా పట్టి ఎదురు తిరిగింది.చుట్టుపక్కల ప్రజలను చైతన్యపరిచి,నైజాం అరాచకాలను తిప్పి కొట్టడానికి ధైర్యంతో ముందుకెళ్లిన వీరనారి చిట్యాల ఐలమ్మ.వారి స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు.ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలను ఏకం చేసి పోరాటం చేయడమే వీరనారి ఐలమ్మకు ఘన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి,పట్టణ ఉపాధ్యక్షురాలు మాయరాని,జిల్లా నాయకురాళ్ళు కొత్త లలిత,సింగనబోన లావణ్య,రాజల్ల, సునీత,ప్రమీల,మమత,లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎండీసీసీబీ చైర్మన్ ను కలిసిన కటకం

కొడంగల్ మండల్ సెప్టెంబర్ 10 జనసముద్రం న్యూస్.

జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి., మహబూబ్ నగర్ వారు నారాయణపేట్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సహకార సంఘలా సమీక్ష సమావేశంలో పీఏసిఎస్ హస్నాబాద్ హెచూ?య కొడంగల్ సంఘ అధ్యక్షులు శ్రీ కట్కం శివకుమార్ గుప్తా, పాల్గొని ఎండీసీసీబీ చైర్మన్ నూతన అధ్యక్షులు, మామిళ్ల విష్ణువర్ధన్ రెడ్డి ని సన్మానించారు.



## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం ఏం ఎల్ ఏ: వెడ్మ బొజ్జు

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 10

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొజ్జు అన్నారు మంగళవారం మధ్యాహ్నం జన్నారంలోని సింగరాయపేట తపాలాపూర్ తిమ్మాపూర్ చింతగూడ పోన్కల్ బాదం పెల్లి గ్రామాలలో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు రైతులతో సమావేశాన్ని నిర్వహించారు భారీ వర్షాలతో పంటలు రైతులకు ఇల్లు కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. అనంతరం ఎంపీడీవో ఆఫీసులో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ. ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి. ఎస్సై రాజ వర్ధన్. అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత

### తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత

### సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి

### ఆంధ్ర మహాసభ సభ్యురాలు

### నేడు చాకలి ఐలమ్మ వర్ధంతి



జన సముద్రం ( డోర్నకల్ డివిజన్)వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. వీరిది వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ.అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని ఉత్పత్తికులాల (బీసీ కులాల) చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి ఆఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది.పండించిన పంటనాది. తీసుకెళ్లడానికి దొరెవ్వడు. నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు.. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్మతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ.ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985 న అనారోగ్యంతో మరణించింది. పాలకుర్తిలో ఐలమ్మ స్మారక స్థూపం, స్మారక భవనాన్ని సిపిఎం పార్టీ వారు ప్రజల విరాళాలతో నిర్మాణం చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 2015 సెప్టెంబరు 10న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందకారత్ ఆవిష్కరించారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి 2022 సెప్టెంబరు 22న ఉత్తర్వులు జారీ చేసింది. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్.

## భారతీయ జనతా పార్టీ సభ్యులు అవుతాం...

## వికసిత భారతన్ని నిర్మిద్దాం : బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్



జనసముద్రం జిల్లా ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ వివిధ మెర్చలా సంయుక్త కార్యశాల (సమావేశం) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి, ఆలేరు నియోజకవర్గం పరిధిలోని జిల్లా పదాదికారులు అసెంబ్లీ కన్వీనర్లు సమావేశం ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ జిల్లా పార్టీ ఆఫీస్ లో వివిధ మోర్చాల సభ్యత్వ ప్రముఖ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది...ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ విచ్చేసి మార్గదర్శన చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా సభ్యత్వ ప్రముఖ రాచకొండ కృష్ణ గారు వివిధ మోర్చాలా సహ ప్రముఖు విజయభాస్కర్ రెడ్డి జిల్లా సభ్యత్వ కమిటీ సభ్యులు రంగారెడ్డి కాటూరి అచ్చయ్య బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్టం కపిల్ కిసాన్ నాయక్ ఎస్సై మోర్చా,మాధురి మహిళా మోరా రాజేందర్ రెడ్డి కిసాన్ మోర్చా, చందా మహేందర్,వట్కూరి అశోక్ గౌడ్ జిల్లా జనరల్ సెక్రటరీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ వివిధ మోర్చాల జిల్లా పదాధికారులు రాష్ట్ర పదాధికారులు సమావేశంలో సభ్యత్వం మార్గదర్శనం చేయడం జరిగింది జిల్లా వ్యాప్తంగా వలిగొండ మండల కేంద్రంలో 13వ తేదీన లాంచనంగా సభ్యత్వం కార్యక్రమం ప్రారంభం జరుగుతుందని పాశం భాస్కర్ గారు వివరించడం జరిగింది.

## పంచాయతీల ఆర్థిక సంఘం నీధులు ప్రాథమిక

## ఆరోగ్య ఉప కేంద్రం పల్లె దవఖానలు పనులు పరిశీలించిన కమిషన్ సభ్యులు.



జన సముద్రం జిల్లా ప్రతినిధి: యాదాద్రి జిల్లా భువనగిరి మండలం అనంతారం గ్రామపంచాయతీకి 16 ఆర్థిక సంఘం కమిషన్ సభ్యులు మరియు రాష్ట్రస్థాయి అధికారులు జిల్లా అధికారులు 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా అనంతారం గ్రామంలో అభివృద్ధి చేసినటువంటి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పల్లె దావఖానా పనులు అదేవిధంగా మండల పరిషత్ 15 ఆర్థిక సంఘం నిధుల ద్వారా నిర్మించిన ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదులు పరిశీలించడం జరిగింది మరియు 15 ఆర్థిక సంఘం నిధులు గ్రామానికి ఏరకంగా ఉపయోగపడినవి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మాజీ ప్రజాప్రతినిధులు,మహిళా సంఘం సభ్యులతో మరియు గ్రామస్తులతో ముఖాముఖి చర్చించారు. మరియు గ్రామ పంచాయతీకి సంబంధించి ఆడిటు అభ్యంతరాలు ఆడిట్ రిపోర్టు మరియు గత ఐదు సంవత్సరాల్లో వచ్చినటువంటి గ్రామపంచాయతీకి వచ్చిన 15 ఆర్థిక సంఘం నిధులు వాటి యొక్క ఖర్చుల వివరాలు మండల పరిషత్ కు వచ్చినటువంటి నిధులు మరియు వాటి ఖర్చుల వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగింది .15వ ఆర్థిక సంఘం నిధుల ఉపయోగించుకొని చేసినటువంటి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పల్లె దవఖాన 15 ఆర్థిక సంఘం హెల్త్ సెక్టార్ నిధులను సక్రమంగా ఉపయోగించుకున్నారని, అదేవిధంగా నాణ్యమైన విద్య కోసం అదనపు తరగతి గదులు నిర్మించి ఈ గ్రామం అభివృద్ధి పట్ల సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.

## పినపాక తహసీల్దార్ పై

## కలెక్టర్ చర్యలు తీసుకోవాలి : గోడిశాల రామనాథం



జన సముద్రం న్యూస్,పినపాక,సెప్టెంబర్ 10.

ప్రజలకు అందుబాటులో ఉండకుండా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన పినపాక తాహసిల్దార్ పై కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామ నాథం డిమాండ్ చేశారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించడం లో నిర్లక్ష్యం, విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేయడంలో అలసత్వం వహించటం, తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండకపోవటం, ఇలా పలు విధాలుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తాసిల్దార్ వ్యవహరిస్తున్న తీరు తమ కాంగ్రెస్ ప్రజా పాలనకు మచ్చ తెచ్చే విధంగా ఉందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా తమ ప్రభుత్వ పాలనను బద్నాం చేయడానికి ప్రయత్నిస్తున్న తహసీల్దార్ ను తక్షణమే కలెక్టరేట్ కు అటాచ్ చేయాలని రామనాథం, కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.




## ఆర్థిక సాయం చేసిన డిండి చేయూత టీం

జనసముద్రం సెప్టెంబర్ 10: డిండి:-

నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో ఎవరు మరణించిన కులమత భేదం లేకుండా ప్రతి ఒక్కరికి ఆర్థిక సాయం చేయాలనే దృఢ సంకల్పంతో 21 మంది సభ్యులుగా ఏర్పడి,ఆర్థిక సాయం చేస్తూ,ఆపదలో అపన్నస్తంగా డిండి యువత చేయూత టీం సభ్యులు ఆదర్శంగా నిలుస్తున్నారు.మండల కేంద్రానికి చెందిన ఆరెకంటి నరసింహ సోమవారం మరణించడం జరిగింది.చేయూత టీం సభ్యులు నరసింహ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,మృతుడి కుటుంబానికి 10,000/- రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో చేయూత టీం సభ్యులు ఆమనగంటి కృష్ణ,బాధమోని శ్రీనివాస్ గౌడ్,మునగపాటి శ్రీను,కుటుంబ సభ్యులు బుష్పాక సాయిలు,బుష్పాక బాలయ్య, శేఖర్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ

## వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ జగన్



కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం, సెప్టెంబర్ 10

భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని లో మంగళవారం రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జగన్ మాట్లాడుతూ భూస్వాములకు వ్యతిరేకంగా బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిడిచిపోతుందన్నారు. ఆమె రజాకార్లకు, పెత్తందారులకు వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలబడిన వీరవనితని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు. రుద్రా అశోక్. కృష్ణ గౌడ్. పాపిరెడ్డి. సన్నీ బాయ్. సత్యనారాయణ. సత్యనారాయణ. నాగరాజు. సతీష్. చంద్రమౌళి రాజు. విటల్. అనిల్ తదితరులు పాల్గొన్నారు



## డిండిలో స్కూల్ బ్యాగుల పంపిణీ


జనసముద్రం సెప్టెంబర్ 10: డిండి:- నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనకబడ్డ 10 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు, బుక్ లు,పెన్ లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ ఆంజనేయులు,ఎస్సై రాజు,ఎంపీడీఓ డానియాల్ పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు అంశాలపై విద్యార్థులకు మార్గదర్శకాలు చేయడం జరిగింది.యూత్ ఫర్ సేవ నిర్వాహకులు మాట్లాడుతూ డిండిలో గల పలు స్కూల్ లలో ఎన్.ఎం.ఎం.ఎస్ కింద సుమారు 20 మంది విద్యార్థులకు ప్రతి నెల ఒక వెయ్యి రూపాయల చొప్పున 4 సంవత్సరాలు స్కాలర్ షిప్ విద్యార్థులకు వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏటి కృష్ణ,డిండి మాజీ ఎంపిటిసి ఏటి రాధిక,కడారి శ్రీశైలం, ఆంజనేయులు,పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి, అధ్యాపకులు నాగరాజు, జయంతి,అనిత,రవి తదితరులు పాల్గొన్నారు.

# పలకరింపులతోనే సగం రోగం నయం చేస్తారు

## – రోగి ప్రాణాలు నిలపడం కోసం అహర్నిశలు కష్టపడే సేవాతత్పరులే వైద్యులు

## – వైద్య సేవలతో ఏజన్సీ ప్రజల మన్ననలు పొందుతున్న 'డా. సీతారామరాజు'

జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 10 (భద్రాచలం) :



భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలో డా. సుబ్బరాజు ఈ పేరు తెలియనివారుండరంటే అతిశయోక్తి కాదు. మూడు, నాలుగు తరాల వారికి వైద్య సేవలందిస్తూ పేదల పక్షపాతిగా నిలిచారు. తెలంగాణాతో పాటు ఆంధ్రప్రదేశ్, చత్తీష్ ఘడ్, ఒరిస్సా తదితర ప్రాంతాల ప్రజలు కూడా డా. సుబ్బరాజు వద్ద వైద్య సేవలు పొందారు... పొందుతున్నారంటే అతిశయోక్తి కాదు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో తన ముగ్గురు కుమారులను కూడా డాక్టర్లను చేశారు. వారు కూడా మెరుగైన వైద్యాన్ని పేదలకు చేరువ చేస్తూ ఏజన్సీ ప్రజల మన్ననలు పొందుతున్నారు. డా. సుబ్బరాజు పెద్ద కుమారుడు కాకినాడలో వైద్యసేవలందిస్తుండగా, రెండవ కుమారుడు 'డా. సీతారామరాజు' భద్రాచలంలో మెడిలైఫ్ ఆసుపత్రిని నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఇక మూడవ కుమారుడు డా. సుధీర్ వర్మ ఇటీవల కాలం చేశారు. డా. సుధీర్ వర్మ మృతి వారి కటుంబంతో పాటు ఆయన వద్ద చికిత్స పొందిన పలువురికి తీరని లోటని చెప్పవచ్చు.

## - రోగి జీవితానికి గొప్ప భరోసా... 'డా. సీతారామరాజు"

రోగి ప్రాణాలు నిలపడం కోసం అహోర్నిశలు కష్టపడే సేవాతత్పరులే వైద్యులు. ఏం పర్లేదు ! తగ్గిపోతుందంటూ ఆశాకిరణాన్ని తెంపి చీటీలో పెట్టిస్తాడే... అదే రోగి జీవితానికి గొప్ప భరోసా... అదే కొండంత ఆశ. ఈకోవకే చెందుతారు భద్రాచలంలోని 'మెడిలైఫ్ ఆసుపత్రి వైద్యులు డా. సీతారామరాజు. మంచితనంలో మేము ఏమాత్రం మా తండ్రి డా. సుబ్బరాజుకు తక్కువ కాదనే విధంగా ఏజన్సీ ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్నారు. తెలంగాణాతో పాటు ఆంధ్రప్రదేశ్, చత్తీష్ ఘడ్, ఒరిస్సా తదితర ప్రాంతాల నుంచి రోగులు నాలుగు రాష్ట్రాల కూడలిలో ఉన్న మెడిలైఫ్ ఆసుపత్రికి వస్తారంటే అతిశయోక్తి కాదు. ఎలాంటి హంగూ, ఆర్భాటం లేకుండా రోగులకు పరీక్షలు నిర్వహించి ఏం పర్లేదు తగ్గిపోతుందని రోగులకు భరోసా కల్పిస్తూ సగం రోగాన్ని పరీక్షించే సమయంలోనే 'డా. సీతారామరాజు" తగ్గిస్తుంటారని ఆయన వద్ద చికిత్స పొందిన పలువురు పేర్కొనడం గమనార్హం. మున్ముందు కూడా ఏజన్సీ ప్రాంత ప్రజలకు 'డా. సీతారామరాజు' సేవలు ఇలాగే కొనసాగించాలని భద్రాచలం పట్టణ ప్రజలతో పాటు ఏజన్సీ ప్రజానీకాం ఆకాంక్షిస్తుంది.



## భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ గారి వర్ధంతి సందర్భంగా వారి స్మృతికి నివాళులు అర్పించారు.

జన సముద్రం (డోర్నకల్ డివిజన్)

మహబూబా జిల్లా కురవి మండలంలోని గ్రామపంచాయతీలోని కార్యాలయంలో చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ సభ అధ్యక్షులుగా మన రజక సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నూరు వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీఓ కురవి గ్రామపంచాయతీ కార్యదర్శి, కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవేరా మోహన్ రావు,కురవి ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ , కురవి మండల టౌన్ అధ్యక్షుడు రాజేందర్ కుమార్ కురవి ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్, కురవిమండల సీనియర్ నాయకులు తుకారాం నాయక్ మిరియాల లచ్చయ్య, దైద భద్రయ్య, దైద వీరయ్య కొనిగంటి వీరన్న, బుక్క నాగరాజ్, మండల యూత్ నాయకుడు కొర్ని అనిల్, ఎస్ఎఫ్ఐ మహబూ బాబాద్ జిల్లా కో కన్వీనర్ గందసిరి జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం .

జన సముద్రం న్యూస్,పినపాక,సెప్టెంబర్10. పినపాక మండల కేంద్రము లోకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ సత్యనారాయణ అధ్యక్షత వహిస్తూ విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి పట్ల గాడ్ థెరీసా మహిళా సంఘం వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ సురక్షిత లైంగిక సంబంధాలు కలిగి ఉండక పోవడం, రక్తదానం చేస్తున్నప్పుడు, రక్త పరీక్ష చేయకుండా రక్తాన్ని ఎక్కించడం, శుభ్రం చేయకుండా ఇతరులకు వాడిన సూదులు,సిరంజీలను వినియోగించడం, వ్యాధి ఉన్న గర్భవతికీ కలిగిన సంతానానికి వ్యాధి రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా డ్రగ్స్ ఉపయోగిస్తే సిరంజీలు ,సూదులు ఇతరులకు వినియోగించడం వంటి కారణాల వల్ల వ్యాధి సంక్రమించడానికి అవకాశం ఉంటుంది అని అన్నారు. కావునా విద్యార్థులు ఎయిడ్స్ పట్ల సరైనటువంటి అవగాహన ఏర్పరచుకొని వ్యాధి నివారణలో యువత భాగస్వాములు ఐ భారతదేశ నుండి ఈ ఎయిడ్స్ వ్యాధిని పారద్రోలడానికి విద్యార్థులందరూ నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు.



## చాకలి ఐలమ్మ తెలంగాణ ధైర్య సాహసాలకు ప్రతీక

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం సెప్టెంబర్ 10లకూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రమేష్ అన్నారు ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ లోని ఆమె విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో సత్యనారాయణ , తూము వినయ్, తూము వేణు, తూము సంతోష్, చున్ను పాషా, సందీప్ సచిన్ , స్వరూప,కర్రెమ్మ, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రవిరాల గ్రామంలో భారీ వరధల కారణంగా నష్టపోయినటువంటి పేద ప్రజలకు స్వచ్ఛంద సంస్థల ద్వారా నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 10

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని రావిరాల గ్రామంలో విద్య హెయిర్ ఎయిర్ బోస్ సంస్థ ఫౌండర్ కె శ్యామ్ ప్రసాద్ సహకారం తో 120 మంది కుట్టుంబలకు, ఇటీవలే కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువు కట్టా తెగిపోవడంతో రావిరాల గ్రామం మొత్తం అతలాకుతలం అవడం వల్ల ప్రజలు రైతులు భారీగా పంట నష్టం ఆస్తి నష్టం పశు నష్టం జరగడంతో చెల్లించి పోయిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ తదుపరి రోజు నుండి ఆ యొక్క గ్రామంలో విస్తృతంగా పర్యటించి మంత్రులతో కలెక్టర్లతో ఎస్పీలతో నిత్యం ఆ యొక్క గ్రామాన్ని పర్యవేక్షిస్తూ సర్వే నివేదికనను గమనిస్తూ, ఈ యొక్క భారీ వర్షాల వల్ల నష్టపోయిన పేద ప్రజలకు రైతులకు అండగా నిలుస్తూ గ్రామంలోని నష్టపోయిన కుటుంబాలకు అందించే విధంగా హైదరాబాదులోని ఎన్జీవోస్, సంస్థల ద్వారా ప్రవేట్ స్వచ్ఛంద సంస్థల ద్వారా గత రెండు రోజుల నుండి సుదీర్ఘ చర్చలు నిర్వహించి రావిరాల గ్రామంలోని ఒక్క కుటుంబానికి 3,500 చొప్పున నిత్యవసర సరుకులను రెండు నెలలకు గాను సరిపడే విధంగా నిత్యావసరా వస్తువులను అందిస్తున్నామన్నారు కొందరు నాయకులు వారి యొక్క రాజకీయ లాబ్ది కోసం ప్రజల దగ్గరకు వచ్చి ఫోటోలకు ఫోజులిస్తూ టూరిస్టులు లాగా వెళ్తున్నారని దయచేసి అలాంటి మానుకొని రాజకీయాలు చేయకుండా ప్రజలు ఇబ్బందులో ఉన్నారు,వారిని ప్రతి ఒక్క నాయకుడు, ప్రజలు కూడా స్వచ్ఛంద సంస్థల వారు ఈ యొక్క గ్రామాన్ని పూర్తిస్థాయిలో ఆదుకోవాలని వేడుకున్నారు..ప్రభుత్వంలోని పలు మంత్రులతో సుదీర్ఘ చర్చలు నిర్వహించే



భారీగా నష్టపోయినటువంటి ఈ యొక్క గ్రామాన్ని ఆదుకోవాలని తక్షణమే వారికి సహాయ సహకారాలు అందించాలని కోరడంతో వెంటనే స్పందించిన పలు శాఖకల మంత్రివర్యులు ప్రభుత్వం నుండి రావిరాల గ్రామానికి నిత్యవసర సరుకులను ఒక ట్రక్కు ద్వారా పంపిస్తున్నామన్నారు..ఈ యొక్క కార్యక్రమంలో నెలకుదురు మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, కాసం లక్ష్మారెడ్డి , ఏదెళ్ల యాదవ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ , వైస్ ఎంపీపీ మాజీ వెంకటేష్ గ్రామ నాయకులు, వెంకట్ రెడ్డీ, యాకన్నా, అశోక్, యూత్ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పార్టీ శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



## సోదరభావాన్ని పెంపొంచేవి గణపతి నవరాత్రులు

వినాయక చతుర్థిని పురస్కరించుకుని చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామం లో అమ్మవారి అలయం లో మంగళవారం రోజు గణనాథున్ని పూజ గుణమోని సైదులు వెంకటమ్మ గారి ఆహ్వానం మేరకు వ్యాపారా వేత్త వారికుప్పల వెంకట్రాములు మరియూ ఉజ్జిని ఏడుకొండలు రావు ఉజ్జిని నరేందర్ రావు (పోస్ట్ )గుణమోని జంగయ్య గారితో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక నిర్వహించారు ఆలయ పూజారి వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వారికుప్పల వెంకట్రాములు గారు మాట్లాడుతూ మనుషుల మధ్యన సోదర భావాన్ని పెంపొందించే ఈ నవరాత్రులను గడియ గౌరారం ప్రజలందరూ భక్తి భావంతో పూజలు జరుపుకోవాలని కోరారు. అదేవిధంగా వినాయక చవితి ఉత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలోప్రజలందరూ పూజలు చేసుకోవాలని సూచించారు. విఘ్నములు తొలగించే వినాయకుడి కృప గడియ గౌరారం ప్రజలందరిపై ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద వృద్ధి చెందాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జానీ ప్రభాకర్ శ్రీనూయం జంగయ్య పాల్గొన్నారు.



## 2.75 ఎకరాల పార్కు స్థలం మరియు మలేషియన్ టౌన్షిప్ వద్ద 5 ఎకరాల స్థలమును హెచ్ఎండిఏ కి కేటాయించాల్సిందిగా

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం సెప్టెంబర్ 10 కూకట్ పల్లి కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కె.పి.హెచ్.బి. డివిజన్లోని 9వ ఫేస్ లోని 2.75 ఎకరాల పార్కు స్థలం మరియు మలేషియన్ టౌన్షిప్ వద్ద 5 ఎకరాల స్థలమును హెచ్ఎండిఏ కి కేటాయించాల్సిందిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి వినతిపత్రం అందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వీటి అభివృద్ధి కొరకై అప్పటి మంత్రిగా ఉన్న కేటీఆర్ చొరవ తీసుకున్నారని అనంతరం ఎన్నికలు రావడంతో పనులు జాప్యం అయ్యాయని..త్వరితగతిన ఈ స్థలాలను హెచ్ఎండిఏ కి కేటాయిస్తే ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు...



## రూ.2 కోట్ల రూపాయల అంచనావ్యయం తో చేపడుతున్న వరద నీటి కాల్వ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం సెప్టెంబర్ 10

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉష ముళ్ళపూడి రోడ్డు లోని ఇండియన్ బ్యాంక్ నుండి ఎల్లమ్మ చెరువు అలుగు వరకు రూ.2 కోట్ల రూపాయల అంచనావ్యయం తో చేపడుతున్న వరద నీటి కాల్వ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన వరద నీటి కాల్వ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని పనులు వేగవంతం చేయాలని అన్నారు. వరద నీటి కాల్వ నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, అవసరమగు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతలు ,నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కల్గకుండా సన్నద్ధం కావాలని, ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముంపుకు గురికాకండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని అధికారులకు సూచించారు. అదేవిదంగా జి హెచ్ ఎం సి మరియు జలమండలి అధికారులు సమన్వయం తో పని చేసి పనులలో పురోగతి సాధించాలని తెలియచేసారు. కార్యక్రమంలో ఏ ఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ మరియు మహాదేవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మోజెస్, షౌకత్ అలీ మున్నా, విష్ణు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## అన్యాయాన్ని నిలదీసిన వీరనారి చాకలి ఐలమ్మ .:- జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 10

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జన్నారం మండల కార్యదర్శి కనికరపు అశోక్ మాట్లాడుతూ వీర వనిత చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడుద్దామని అన్నారు. తెలంగాణలోని భూస్వాములు, పటేల్, పట్వారిలకు ధీటుగా నిలబడ్డది. సంఘం బలోపేతం కోసం, ఆనాడు చాకలి ఐలమ్మ ఇల్లే కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం. అగ్ర నాయకులు ఐలమ్మ ఇంటికి వచ్చి పోతుండడంతో, దొర గూండాలు పోలీసుల నుండి రక్షించేందుకు ఐలమ్మకు మరింత పకడ్బందీగా రక్షణ కల్పించింది పార్టీ. సాయుద పోరాటం ప్రారంభం కావడంతో చాకలి ఐలమ్మ కుటుంబం పై కక్ష సాధింపులు పెరిగాయి కుటుంబమంతా చెల్లాచెదురైంది ఆమె కుమారులులచ్చయ్య సోమయ్యలు సాయిధ సమరంలో దళ కమాండర్లుగా ఏరియా కమిటీ నాయకులుగా ఉన్నారు. ఐలమ్మ బిడ్డ సోమ నరసమ్మ కొరియర్గా సేవలు అందించింది. చాకలి ఐలమ్మ అజ్ఞాతంలోకి వెళ్లి 50 ఏళ్ల వయసులో నాయకులతో పోటీపడి పనిచేసింది. ఐలమ్మ పోరాట పటిమను కొనియాడుతూ చాకలి ఐలమ్మ చిత్రపటానికి మంగళవారం రోజున జన్నారం సిపిఎంమండల కమిటీ, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . తధానంతరం జోహార్లు కామ్రేడ్,ఐలమ్మ జోహార్లు. అంటూని నాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులు బుచ్చన్న, లింగన్న, అంబటి లక్ష్మణ్, రాజన్నతదితరులు పాల్గొన్నారు.



## జయానగర్ రోడ్డు గుంతలు పడి ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం సెప్టెంబర్ 10

124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మచెరువు ప్రక్కన జయానగర్ కాలనీకి వెళ్లే మట్టి రోడ్డును తాత్కాలికంగా చదును చేస్తున్న పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో డ్రైనేజీ నిర్మాణ పనులు మరియు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహణదారులను జయానగర్ రోడ్డుకు దారి మళ్లించి పంపించడం జరుగుతుందని అన్నారు. అయితే ఈ జయానగర్ రోడ్డు గుంతలు పడి ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి వాహనదారులు మరియు ప్రజల విజ్ఞప్తి మేరకు గుంతల రోడ్డును తాత్కాలికంగా చదునుచేసి లెవిలింగ్ చేయడం జరుగుతుంది అని తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, విష్ణు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్ణపు సోమయ్య ను పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10 మహబూబాబాద్ టౌన్ పరిధిలో మానుకోట జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య ధర్మపత్ని సూర్నపు సావిత్రి ఆదివారం హఠాన్మరణం చెందడంతో మంగళవారం చిలువేరు ఫౌండేషన్ వ్యవస్థాపకులు సమ్మయ్య గౌడ్ సోమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. సావిత్రి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆమె కుటుంబానికి పార్టీకి చేసిన సేవలను భర్త సోమయ్య వివరించి కన్నీటి పర్యంతం అయ్యారు. ఆయనను సమ్మీ గౌడ్ ఓదార్చి సోమన్న భార్య వియోగం తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆకుల రాజు, నాయకులు వీరన్న, రాజమౌళి, మహేష్ రామూర్తి మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, చిలువేరు సాయి గౌడ్, ముఖేష్, రాజు, సిపిఎం టౌన్ నాయకులు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో భారీ వర్షంవరదల వలన సంభవించిన నష్ట నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలి. జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ కి వినతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 10

మహబూబాబాద్ పట్టణ పరిధిలో అఖిల భారత రైతు కులీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండ్ రాష్ట్రంలో గత వారంరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన ఊర్లు ఏర్లు అన్ని ఏకమై వందలాది గ్రామాలు జల దిగ్బంధ నాని కి గురయ్యాయి. తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండ్ చేశారు. ఈరోజు అఖిల భారత రైతు కులీ సంఘం కేఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం గత ఎనిమిది రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించి జిల్లా జాయింట్ కలెక్టర్ డేవిడ్ కి కలిసి జరిగిన నష్ట%శీ% పై వినతిపత్రం సమర్పించడం జరిగింది జిల్లాలో ఇప్పటి వరకు అందిన ప్రాధమిక సమాచారం ప్రకార జిల్లాలో ప్రాణా నష్టం జరిగి కొంత మంది వరదల్లో చిక్కుకొని మృతి చెందారాని కొంతమంది గల్లం తయ్యారాని వారి ఆచూకీ ఇంకా తెలియ రావడం లేదు. రోడ్లు, రైల్వే లైన్లు ధ్వంసమై రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. రైళ్లు బస్సులు ఎక్కడికక్కడ ఆగిపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ వర్ష బీభత్సం వలన వ్యవసాయ రంగం కుదేలైంది. జిల్లాల్లో వేలాది ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. జిల్లా వ్యాప్తం ఒకటి రెండు మండలాల్లో ఐదు ఆరు చెరువు పైగా తెగిపోయాయి.వేలాది ఎకరాల పంట భూములు కోతకు గురవ టంతో పాటు పొలాల్లో ఇసుక మేటలు పెట్టి సేద్యానికి పనికి రాకుండా పోయాయి. ప్రధానంగా కొన్ని మండలాలలో భారీగా పంట నష్టం సంభవించింది. మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్న నేపథ్యంలో ప్రజానీకం తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని ప్రకృతి విపత్తుగా పరిగణించి నందున యుద్ధ ప్రాతిపదికపై జిల్లాలో సహాయక చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వానికి కోరారుడిమాండ్స్:- ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందించాలి.పశువులు, కోళ్లు



కోల్పోయిన వారి నష్టానికి తగిన పరిహారం అందించి ఆదుకోవాలి. తెగిపోయిన చెరువులు కుంటలను గండ్లు పడిన కాలువలను వెంటనే మరమ్మతులు చేయించాలి. నష్టపోయిన పంటల వివరాలను రికార్డు చేసి తగిన నష్టపరిహారాన్ని అందించాలి.వరద కోతకు గురైన,ఇసుక మేటలు వేసిన భూములు సాగులోకి తెచ్చు కొనేందుకు ఆర్థిక సహకారం అందించాలి.జిల్లాలో తక్షణమే పంటల బీమా పథకాన్ని అమల్లోకి తీసుకురావాలి ఇంకా వర్షం, వరద ప్రమాదం పొంచి ఉన్నందున ముందస్తుగానే తగిన సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గం డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి జి సక్రు నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సామ పాపయ్య యాకయ్య భూక్య సూర్య తదితరులు పాల్గొన్నారు అఖిల భారత రైతుకూలీ సంఘం ఏ కె ఎం ఎస్ మహబూబాబాద్ కార్యవర్గం.జీ సక్రు కార్యదర్శి

# చిన్నారికి ప్రాణానికి కొండంత అండగా నిలిచిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

జనసేన న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 10 నీ బిడ్డకు ఏమి కాదు – అధైర్య పడకండి – నేనున్నాను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని భరోసాలివర్ వ్యాధితో బాధపడుతున్న బాలుడి(8) వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.12లక్షల ఆర్థిక సహాయందుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో బాలుడి కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి అందచేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ – బాలుడు కోలుకునే వరకు అన్ని విధాల అండగా ఉంటామని చింతమనేని భరోసా – కృతజ్ఞతలు తెలిపిన బాలుడి కుటుంబ సభ్యులు సాటి చిన్నారులతో కలిసి ఆటలాడుకునే వయసులో ఉన్న బాలుడి కుటుంబాన్ని లివర్ వ్యాధి రూపంలో భారీ కష్టం కలిగింది. అయితే తన నియోజకవర్గంలో ఏ వ్యక్తి ఇంటిలో కష్టం వచ్చినా పెద్ద కొడుకు లాగ అండగా నిలిచే దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. దెందులూరు మండలం సోమవరప్పాడు పంచాయితీ చల్లపల్లి గ్రామానికి చెందిన ఏం.సుదర్శన్ రావు కూలి పనులు చేస్తూ జీవిస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు. అయితే గత జులై నెల నుంచి 8సంవత్సరాల వయసు కలిగిన ఆయన చిన్న కుమారుడు తీవ్ర అనారోగ్యానికి గురి కాగా పలు ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించారు. లివర్ డ్యామేజ్ అయిందని వైద్యం నిమిత్తం దాదాపు 22లక్షలు రూపాయలు ఖర్చు అవుతాయని వైద్యులు తెలిపారు. అయితే కూలి పనులు చేసుకుని జీవించే ఆ కుటుంబం ఈ వార్త విని ఎంతో కుమిలి పోయారు.. అయితే కష్టంలో ఉన్నారు అని తెలిస్తే శత్రువు విషయంలో కూడా స్పందించే దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు బాలుడి పరిస్థితి వివరించారు. చిన్న వయసులో బాలుడు ఎదుర్కొంటున్న ఇబ్బందిని చూసి చలించి పోయిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బాలుడు తండ్రితో మాట్లాడుతూ అధైర్య పడొద్దని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లి, కూటమి ప్రభుత్వం తరపున బాలుడి వైద్యానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నెరవేరుస్తూ బాలుడు వైద్యం కోసం రూ.12లక్షల రూపాయల ఎల్ ఓ సి నీ బాబు చికిత్స పొందుతున్న హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రి పేరిట మంజూరు చేసి, సంబంధిత ఎల్ ఓ సి పత్రాలను మంగళవారం ఉదయం దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో బాలుడు తండ్రికి,



కుటుంబసభ్యులకు అందచేశారు. బాలుడు కోలుకునే వరకు అన్ని విధాలా అండగా ఉంటామని, తప్పకుండా బాబు కోలుకుని మళ్ళీ సాటి పిల్లలతో కలిసి ఆటలు ఆడుకుంటాడని, అధైర్య పడొద్దంటూ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా కూలి పనులు చేసుకునే తమ బాబుకు వచ్చిన కష్టంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కొండంత అండగా నిలిచారని, అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బాలుడు తండ్రి సుదర్శన్ తెలిపారు ఈ కార్యక్రమంలో దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు కరుణ చేయరాదని కార్మిక సంఘాలు వెల్లడి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 10 విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని నిరసిస్తూ కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు.స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా రాస్తారోకో చేపట్టారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వెనక్కి తీసుకోవాలని, విశాఖ ఉక్కు సొంత గనులు కేటాయించాలని, సెయిల్ లో విలీనం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని పెద్ద పెట్టున నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్సులు డీఎన్ వీడి ప్రసాద్, కే.బుచ్చిబాబు, బద్ద వెంకటరావు లు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్టీల్ ప్లాంట్ ను నిర్వీర్యం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. గత మూడేళ్లుగా స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేయాలని మోడీ ప్రభుత్వం విశ్వ ప్రయత్నం చేసిందని, కానీ రాష్ట్ర ప్రజానీకం మద్దతుతో కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారని ఫలితంగా ప్రభుత్వం వెనకడుగు వేసిందన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పథకం ప్రకారం స్టీల్ ప్లాంట్ ను నష్టాల్లోకి నెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం సంవత్సరానికి 73 లక్షల టన్నులు ఉండగా గత సంవత్సరం 45 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేశారన్నారు. ఫలితంగా రోజుకి 10 కోట్ల రూపాయలకు పైగా నష్టం వస్తుందన్నారు. దేశంలోనే అత్యంత నాణ్యమైన విశాఖ స్టీల్ ఉత్పత్తిని కావాలనే బిజెపి ప్రభుత్వం తగ్గించి నష్టాల్లోకి నెట్టి ప్రైవేటు వారికి అప్పజెప్పేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. నూతన ప్రభుత్వ ఏర్పడిన తర్వాత స్టీల్ ప్లాంట్ ని సందర్శించిన కేంద్ర మంత్రి కుమారస్వామి , సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ విశాఖ స్టీల్ ప్లాంట్ దేశంలోనే అత్యుత్తమ స్టీల్ ప్లాంట్ అని కొనియాడారన్నారు. 45 రోజుల్లోనే స్టీల్ ప్లాంట్ రక్షించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని, మోడీని ఒప్పించి స్టీల్ ప్లాంట్ ను పూర్తి సామర్థ్యంతో నడిపిస్తామని హామీ ఇచ్చారన్నారు. నేటికి రెండు మాసాలు గడిచినా స్టీల్ ప్లాంట్ ను పూర్తిస్థాయిలో నడపడానికి ఎటువంటి చర్యలు తీసుకోగా ప్లాంటును నాశనం చేసేందుకు అన్ని ప్రయత్నాలు ముమ్మరం చేసిందన్నారు. 32 మంది ఆంధ్రుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు వారికి



కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం దుర్మార్గంగా కుట్రలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయడానికి, సొంత గనులు సమకూర్చడానికి గాని మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. తెలుగుదేశం మద్దతుతో కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వాన్ని చంద్రబాబు నాయుడు స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కనీసం ప్రశ్నించడం లేదన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు బీజేపీపై ఒత్తిడి తెచ్చి స్టీల్ ప్లాంట్ ను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంఘాల నాయకులు దేగ ప్రభాకర్, కే శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బండి వెంకటేశ్వరరావు, కిసాన్ సెల్ నాయకులు రాజనాల రామ్మోహన్రావులు మాట్లాడుతూ లక్ష మంది కార్మికులకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి చూపిస్తూ, మూడు లక్షల కోట్ల సంపద కలిగిన స్టీల్ ప్లాంట్ ను ప్రవేటు వారిని కట్టబెట్టాలని చూస్తే రాష్ట్రంలో ఉన్న రైతులు కార్మికులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే ఆలోచన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో ప్రజల నుండి వ్యతిరేకత వల్లే మోదీ ప్రభుత్వానికి సొంతంగా మెజారిటీ రాలేదని ఇప్పటికైనా ఆ విషయాలు గ్రహించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలోఏఐటియుసి నాయకులు ఆర్. శ్రీనివాస్ డాంగే, ఎం కృష్ణ చైతన్య, కే. కృష్ణమాచార్యులు, అప్పలరాజు,పి శ్రీనివాసరావు, హేమ శంకర్,

# రాష్ట్రంలో పనిచేసే ప్రభుత్వం అధికారంలో ఉంది వరద బాధితులకు ఆందోళన వద్దు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.10. గుడివాడ రూరల్ మండలంలోని వరద ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే రాము పర్యటన పకడ్బందీగా వరద నష్ట అంచనాలు రూపొందిస్తున్నాం..... వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేలా నష్ట అంచనాల రూపకల్పన పకడ్బందీగా జరుగుతున్నాయని.... రాష్ట్రంలో పనిచేసే ప్రభుత్వం ఉందని.... నష్టపోయిన రైతులెవరు ఆందోళన చెందనవసరం లేదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ రూరల్ మండలంలోని వరద ముంపు బాధిత రైతులను ఆయన పరామర్శించారు. మండలంలోని తట్టివర్రు,రామనపూడి గ్రామాల్లో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే రాము పర్యటించారు.....గ్రామాల్లో వరద ముంపు పంట పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు......వరద నీరు బయటకు వెల్లెలా చేస్తున్న పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. నిర్లక్ష్యానికి తావులేకుండా ఎన్యుమరేషన్ నిర్వహించాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు.......వరద ప్రభావంతో నష్టపోయిన పంచాయతీల త్రాగునీటి చెరువుల నష్ట అంచనాలను కూడా పూర్తిస్థాయిలో రూపొందించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఎమ్మెల్యే రాము ఆదేశించారు. నష్ట అంచనాల రూపకల్పనలో నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించే ప్రసక్తి అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పనులు సరిగ్గా చెయ్యక పోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడివాడ నియోజకవర్గంలో డ్రైనేజీ, ఇరిగేషన్ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించే పరిస్థితి లేదని హెచ్చరించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా.... పకడ్బందీగా నష్ట అంచనాలు



రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే రాము తెలియచేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలోపనిచేసే ప్రభుత్వం ఉందని.....గత ప్రభుత్వం మాదిరి మోసపోతామన్న ఆందోళన వద్దని బాధిత రైతులకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ప్రజల్లో కూడా ఎంతో చైతన్యం వచ్చిందని సమస్యలపై ప్రశ్నిస్తున్నారని... అంతే కాకుండా విపత్కర పరిస్థితుల్లో సామాజిక స్పృహతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేస్తున్నారని ఎమ్మెల్యే రాము ఈ సందర్భంగా అన్నారు. ఎమ్మెల్యే రాము పర్యటనలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర్రావు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, ఎండిఓ వెంకట రమణ, మండల టిడిపి నాయకులు కైలే కాళిదాసు, సర్పంచ్ శివయ్య, సూరపనేని చిన్నబాబు, గోపాలకృష్ణ, టైగర్, కైలే రంజిత్, మత్తే వెంకటేశ్వరరావు రెవెన్యూ, వ్యవసాయ, ఇరిగేషన్, డ్రైనేజీ, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రాయచోటి నియోజకవర్గం, పెద్దమండెం పాపేపల్లిలో అపశృతి వినాయకుడి నిమజ్జనానికి వెళుతున్న ట్రాక్టర్ బోల్తా. పదిమందికి తీవ్ర గాయాలు, పదేళ్ల బాలుడుదుర్మరణం.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 10 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం పెద్దమండ్యంలో జరిగిన వినాయకుడి నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది. పాపేపల్లె పంచాయతీ పెద్ద తుర్కపల్లికి చెందిన మౌలా కుమారుడు అబ్దుల్(10) మరికొందరితో కలిసి వినాయక నిమజ్జనంలో పాల్గొన్నాడు. ఈక్రమంలో వినాయక విగ్రహం పెట్టిన ట్రాక్టర్లో వెళ్తుండగా పాపేపల్లి ఆర్చ్ వద్ద ఆ వాహనం బోల్తా పడింది. ఈప్రమాదంలో అబ్దుల్ చనిపోయాడు. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.







# సామాన్యుడుపై.. చేయి చేసుకున్న.. "వీఆర్వో జయలక్ష్మీ"....!! ప్రభుత్వం సీరియస్

## వీఆర్వో జయలక్ష్మీకి షోకాజ్ నోటీసిచ్చిన... " కలెక్టర్ సృజన"

## వీఆర్వోను విధుల నుంచి తప్పించారు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 10 జన సముద్రం న్యూస్ అమరావతి న్యూస్:-విజయవాడ వరద బాధితుల పై చేయి చేసుకున్న.. "వీఆర్వో జయలక్ష్మీ"... తీరుపై నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సీరియస్ అయింది. వీఆర్వోను విధుల నుంచి తప్పించు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన.వీఆర్వో జయలక్ష్మీకి షోకాజ్ నోటీసిచ్చిన కలెక్టర్ సృజన%రా%.వీఆర్వోను విధుల నుంచి తప్పించు...!!బాధితులతో సంయమనంగా వ్యవహరించాలని ఇప్పటికే చంద్రబాబు సూచనలు చేయడం జరిగింది..ల బాధల్లో ఉన్న బాధితులు ఓ మాట అన్నా.. ఓపిగ్గా సమాధానం చెప్పాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారు.సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ఆదేశిస్తున్నా...!! మారడం లేదు.. కొందరి ఉద్యోగుల తీరు. ఇక తీరు మారని ఉద్యోగుల విషయంలో కఠినంగా వ్యవహరించనున్న నారా చంద్రబాబు నాయుడు, ప్రభుత్వం%రా% వెంటనే చర్యలు తీసుకుంటోంది. అంటూ చెప్పుకొచ్చారు.. ఇటువంటి వారు ఎవరన్నా ఉన్నా తక్షణమే తమ పద్ధతులు మార్చుకోవాలని లేని యెడల ఇబ్బందులు తప్పవని విశ్లేషకులు చెప్పు వస్తున్నారు





# చట్టి గ్రామాన్ని పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో 41 కాంటూర్ క్రింద చేర్చి భూ నష్టపరిహారము మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు

జన సముద్రం న్యూస్ చింతూరు సెప్టెంబర్ 10:-

ప్రతి సంవత్సరం మా గ్రామము వరదల కారణంగా మునుగుతున్నది. మొన్న జూలై ఆగస్టులో వరద వచ్చి వెళ్ళింది. దీనితో వ్యవసాయం చేయలేనటువంటి పరిస్థితి మరి ఆగస్టు చివరన సెప్టెంబర్ లో వరి నారు నాట్లు వేశారు చట్టి గ్రామ ప్రజలు మళ్లీ వరదలు వచ్చి పంటను నాశనం చేసింది. ఇలా ప్రతి ఏడాది రెండు మూడు సార్లు వరదలు రావటం పంటలను ముంచటము జరుగుతుంది. మరి ప్రతి ఏడాది రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు కనుక మా గ్రామాన్ని పోలవరం ప్రాజెక్ట్ ముంపులో 41 కాంటూర్ లో కలిపి మా గ్రామానికి నష్టపరిహారం అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కూడా అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# యర్రబాలెం లో వినాయకుని విగ్రహం ఊరేగింపు, అనంతరం నిమజ్జనం

## పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా కార్యకర్తలు





జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 10, పల్నాడుజిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.

మండలంలోని యర్రబాలెం గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా టీడీపీ వారు ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం నిమజ్జనానికి ముందు మంగళవారం గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామి వారి ప్రసాదమైన పులిహోర, పాయసం భక్తులకు అందజేయడం జరిగింది. పిల్లలు, పెద్దలు, మహిళలు అధికసంఖ్యలో ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారిని అడిగొప్పల వద్ద గల పెద్ద కాలువ లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జూలకంటి ని కలిసిన కంభంపాటి అనిల్ కుమార్

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 10, పల్నాడుజిల్లా,మాచర్ల.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కంభంపాటి అనిల్ కుమార్ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ని కలవడం జరిగింది .

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత ఉమ్మడి టీడీపీ అభ్యర్థిగా తన గెలుపునకు సహకరించిన నాయకులకి ,కార్యకర్తలకి, ప్రజలకి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే మాచర్ల పట్టణ అభివృద్ధి కోసం సేవకుడిగా పని చేస్తానని అన్నారు.



అన్యాయం ,ఆక్రమాలు, వ్యాపారస్తులను ఇబ్బందులకు గురి చేసే వారిని ఉపేక్షించేది లేదు అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

# జనసేన పార్టీ ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం ఊరేగింపు, నిమజ్జనం

## పాల్గొన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.

మండలంలోని యర్రబాలెం గ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గంధం మల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం మంగళవారం నిర్వహించారు. మొదట స్వామి వారి విగ్రహాన్ని గ్రామ



పుర వీధుల్లో యువకుల కేరింతలు, నృత్యాల మధ్య ఊరేగించారు. ఈ సందర్భంగా ఒకరి పై ఒకరు పసుపు, కుంకుమ చల్లుకుంటూ సందడి చేశారు. స్వామి వారి ప్రసాదమైన పులిహోర, పాయసం భక్తులకు అందజేశారు.

అనంతరం అడిగొప్పల గ్రామం వద్ద గల పెద్ద కాలువ లో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,జనసేన వీర మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు. డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్

- గ్రామాలలో ప్రజలు అంటువ్యాధులకు గురికాకుండా చర్యలు
- త్రాగునీరుగా శుద్ధ జలాలు అందించడమే లక్ష్యం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 10

: భారీ వర్షాల కారణంగా జిల్లాలో అనేక గ్రామాలు నీటమునిగి బురదమయం అవ్వడంతో జిల్లా వ్యాప్తంగా రెండు వారాలపాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా గ్రామాలలో పంచాయతీ సిబ్బంది ఏవిధంగా పారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నారో పరిశీలించడానికి మంగళవారం ఆకస్మికంగా కుక్కునూరు మండలం వచ్చారు. సందర్భంగా గ్రామంలో అనేక ప్రాంతాలు సందర్శించిన డీపీఓ త్రాగునీటి స్కీంని పరిశీలించి దగ్గిరలో ఉన్న ప్రధాన వాల్వ్ ఛాంబర్ తనిఖీ చేసారు. చుట్టుప్రక్క ప్రాంతాలను సందర్శించి స్థానికులతో మాట్లాడుతూ ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే కాచి చలార్చిన నీరు మాత్రమే త్రాగాలని సూచించారు. ప్రజా ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని జిల్లాలో 5 వందల 47 గ్రామ పంచాయతీలలో 547 పారిశుధ్య టీంలు వేసి నిరంతరం మురుగునీటి కాల్వలు శుభ్రపర్చడం, చెత్తకుప్పలు



తొలగించడం, లోతెట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్న నీటిని కచ్చా డ్రైన్స్ తీసి తొలగించడం చేస్తున్నామని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో పదిహేనవ ఆర్థిక సంఘం నిధులున్నాయని, తగినన్ని శానిటేషన్ మెటీరియల్స్ సిద్ధం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బంది పట్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కమీషనర్ పంచాయతీ రాజ్ కార్యాలయం నుంచి వచ్చిన ప్రత్యేక అధికారి వెంకట ప్రసాద్, డివిజనల్ పంచాయతీ అధికారి రాజావుల్లా, విస్తరణ అధికారి నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి మోహనరావు తదితరులు పాల్గొన్నారు

# రజక యూత్ ఆధ్వర్యంలోని వినాయకుని ఊరేగింపు, నిమజ్జనం



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.

వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలోని యర్రబాలెం గ్రామంలో రజక యూత్ ఆధ్వర్యంలో గత 7వ తేదీన వినాయకుని విగ్రహం ఏర్పాటు చేశారు. మంగళవారం నిమజ్జనం సందర్భంగా సోమవారం రాత్రి బాణాసంచా కాలుస్తూ,డీజే సాంగ్స్, యువకుల కేరింతలు, నృత్యాల మధ్య గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామి వారి ప్రసాదమైన పులిహోర, పాయసం భక్తులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రజక యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైండ్‌గేమ్ ఆపాలి.

## అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల రాస్తారోకో హెచ్చరిక

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,సెప్టెంబర్10,, వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర బిజెపి, రాష్ట్ర టిడిపి ప్రభుత్వాలు చాపకిందనీరులా నిర్వీర్యం చేయడం తగదని, మైండ్‌గేమ్ ఆపాలని అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జెఎసి నాయకులు హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకోసం రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబరు 10న రాస్తారోకోలు చేయాలని జెఎసి ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం విశాఖలో స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ పోరాటకమిటి జెఎసి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద నుండి ఆశీలమెట్ట మీదుగా లలితజ్యూయలర్ జంక్షన్‌లో రాస్తారోకో చేపట్టారు.

విశాఖ ఉక్కుతెలుగోడు హక్కు, ఎవడ్రా అమ్మేది ఎవడ్రా కొనేది, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని నినాదాలతో హోరెత్తింది. రోడ్డుపై కార్యకర్తలు బ్కెటాయించడంతో బస్సులు, ఇతర వాహనాలు పెద్దఎత్తిన ఆగి ట్రాఫిక్ బంద్ అయ్యింది. టూటౌన్ సిఐ సారధ్యంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది జోక్యం చేసుకొని కార్మిక సంఘాల నాయకులను ప్రక్కకు లాగడానికి ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పట్టుదలగా రాస్తారోకో చేసారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎస్.జ్యోతీశ్వరరావు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సిచ్.అచ్యుతరావు, ఐ.ఎన్.టి.యు.సి జాతీయనాయకులుబి.నాగభూషణం, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు జూన్11న వచ్చిన కేంద్ర





మంత్రి ప్లాంట్‌ను ప్రైవేట్ చేయబోమని, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చి నేడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు రెండు నిలుపుదల చేయడంతగదన్నారు.

సొంతగనులు సమకూర్చకపోగా గంగవరపోరం నుండి రావాల్సిన బొగ్గును సైతం నిలుపుదల చేయడం సిగ్గుచేటన్నారు. నేటికీ స్టీల్ ఆధారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)లో విలీనం చేయలేదు. కనీసం ఎన్.ఎం.డి.సి నుండి ఖనిజం కూడా ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల నుండి అప్పులు తీసుకోవడానికి గ్యారంటీ ఇవ్వకపోవడం నేడు ప్లాంట్‌ను కృంగతీస్తున్నాయి. ప్రధానమంత్రిని విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై రాష్ట్ర బిజెపి అధ్యక్షరాలు పురంధేశ్వరి కలిశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్టీల్ మంత్రి కుమార్ స్వామిని, ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిశారు. కానీ ఫలితం శూన్యం. గత రెండునెలల్లో విశాఖ స్టీల్ పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. ఉద్యోగులకు, కార్మికులకు జీతాలు చెల్లించడం లేదు. స్టీల్‌ప్లాంట్ ఇప్పటివరకు ఒక్కశాతం కూడా ప్రైవేట్‌పరం కాకుండా పోరాటంతో అడ్డుకున్నామని భవిష్యత్‌లో కూడా మోడీ, చంద్రబాబుల మెడల వంచ్కెనా దీనిని కాపాడుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పి.మణి, రెహ్మాన్,పి.వెంకటరెడ్డి,గణేష్‌పాండా,ఎం.సుబ్బారావు, దేవా, అప్పలరాజు, శేఖర్, మౌళి, నరేంద్రకుమార్, పి.ఇందిరా, ఓ.అప్పారావు, పి.లక్ష్మి, వామనమూర్తి, తిరుపతిరావు,నూకరాజు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి విపత్తులో ఇల్లు మునిగి... పంటలు పోయి....

## రోడ్లు, త్రాగునీటి వ్యవస్థలు నాశనమై కష్టాల్లో ఉన్నవారికి మనమందరం బాసటగా నిలవాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ నియోజకవర్గంలోని పునరావాస కేంద్రాలను పరిశీలిలన
- నందివాడ హైస్కూల్లోని కేంద్రంలో.... ముంపు గ్రామాల ప్రజలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే రాము
- రేపు నందివాడలో పర్యటించనున్న కేంద్ర బృందానికి......వరద నష్టాన్ని వివరిస్తాం: ఎమ్మెల్యే రాము

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.10.

గుడివాడ నియోజకవర్గంలోని వరద బాధితుల పునరావస కేంద్రాలలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారంమధ్యాహ్నం పర్యటించారు.

పునరావాస కేంద్రాల్లోని ప్రజలతో ఆయన మాట్లాడారు. కేంద్రాల్లో అందిస్తున్న సౌకర్యాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి సహాయం అందుతుందని ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు.

పునరావస కేంద్రాల్లో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని..... కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము సూచించారు.

అనంతరం నందివాడ హైస్కూల్లోని ప్రభుత్వ పునరావాస కేంద్రంలో ముంపు బాధిత ప్రజలతో కలిసి ఎమ్మెల్యే రాము భోజనం చేశారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ చూడని ఉపద్రవం వచ్చి లక్షలాది మది నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నందివాడ మండలంలో వరద వచ్చి వారం రోజులు గడిచిన ఇంకా తగ్గకపోవడం వరద తీవ్రతకు నిదర్శనమన్నారు.వరద బాధిత గ్రామాల్లోని 12వేల మందినిసురక్షితప్రాంతాలకుతరలించామని......వారిలో 7వేల మంది వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఉన్నారని ఎమ్మెల్యే రాము వెల్లడించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు.

ఇల్లు మునిగి... పంటలు పోయి.... రోడ్లు, త్రాగునీటి వ్యవస్థలు నాశనమై ప్రజలు తీవ్ర కష్టాల్లో ఉన్నారని..... వారికి మనమందరం అండగా నిలవాలని రాము విజ్ఞప్తి చేశారు.విపత్కర పరిస్థితుల్లో సామాజిక స్పృహతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేస్తున్న వారందరికీ ఎమ్మెల్యే రాము చేతులెత్తి నమస్కరిస్తూన్నానన్నారు.

రేపు నందివాడలో పర్యటించనున్న కేంద్ర బృందం దృష్టికి.... ప్రజల కష్టాలను తీసుకెళ్తానని.... నష్ట నివారణకు మెరుగైన నిధులు సాధించి గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత నాదని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఎమ్మెల్యే రాము పర్యటనలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర్రావు, నందివాడ గుడివాడ రూరల్ మండలాల టిడిపి అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, వాసే మురళి, నందివాడ ఎండిఓ నాగేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ మల్లికా, ఆర్.ఐ గణేష్, ఎస్సైలు శ్రీనివాసరావు, చంటిబాబు, నందివాడ టిడిపి నాయకులు చాట్రగడ్డ రవి, సీతయ్య, దారం శ్రీను, శివ, ఏసు పాదం, కొండలు, కొల్లు రమ్య, పలు ప్రభుత్వ శాఖల యంత్రాంగం, సచివాలయ ఉద్యోగులు, పలు గ్రామాల పెద్దలు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజా హాస్పిటల్ వారితో ఉచిత వైద్య శిబిరం

జీలుగుమిల్లి సెప్టెంబర్ నెల 10 న్యూస్ : పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో పరెడ్డి వెంకయ్యమ్మ వారి పన్నెండవ వర్ధంతి సందర్భంగా జంగారెడ్డిగూడెం రాజా హాస్పిటల్ వారితోఉచితవైద్యశిబిరం ఆధ్వర్యంలో మంగళవారం బ్యాంక్ ఆఫ్ ఇండియా రోడ్డులో డాక్టర్ .ముప్పన రాజారెడ్డి, డాక్టర్ ముప్పన సుష్మ , డాక్టర్ జె .జ్ఞనేశ్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంతో ఘనంగా వర్ధంతి జరుపుతూ నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతోఈఉచితవైద్యశిబిరంఏర్పాటు చేశామన్నారు. అందరూఆరోగ్యంగాఉంటేనేసమాజంబాగుంటుందని ఆరోగ్యంపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



400 మంది రోగులకు గుండె, మూత్ర కోశ, నరాల, ఎముకల, గైనకాలజి సంబంధిత రోగులకు జనరల్ సర్జన్, జనరల్ ఫిజీషియన్ వైద్యులు వైద్య సేవలు అందించి సలహా ఇచ్చారని, అలాగే ఈసీజీ, రక్త పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొల్లూరిరాంబాబు, ఉపసర్పంచ్ రాఘవరెడ్డి, పి.లక్ష్మి రెడ్డి , శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, చౌదర్ రెడ్డి, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాలు పాల్గొన్నారు.



# పాడేరు నియోజకవర్గంలో పర్యటించిన గిరిజన-శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి!!

## వర్షం వల్ల శిథిలమైన వంతెనలను పరిశీలించారు

జనసముద్రం న్యూస్ తేదీ 10:

పాడేరు గిరిజన –శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడిసంధ్యారాణి,అల్లూరి జిల్లాలో పర్యటించారు. పర్యటనకు వచ్చిన మంత్రినీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, కార్యకర్తలు కలసి జ్యోతి వెలిగించి,, హారతి ఇచ్చి బొట్టు పెట్టి,,సంప్రదాయ పరముగా ఘన స్వాగతం పలికారు. ఈ రెండు రోజులనుండీ కురిసిన భారీ వర్షాలకు శిథిలమైన వంతెనలను పర్యటనలో పరిశీలించడం జరిగింది.

గిరిజన ప్రాంతంలో ఉన్న సమస్యలు, మంత్రి కి తెలియ జేయ టం జరిగింది.

ఈ పర్యటనలో మాజీ ఎమ్మెల్యే గి డ్డి ఈశ్వరి, మాజీ



జి.సి.సి.మాజీచైర్మన్ఎం.వి.వి.ఎస్.ప్రసాద్,అన్నిశాఖలఅధికారులు,కార్యకర్తలుపర్యటనలోపాల్గొన్నారు.

# గోదావరిలో నీటిమట్టం పెరగటం వలన రెండో ప్రమాద హెచ్చరికజారీ చేయడం జరిగినది

జనసంద్రం న్యూస్ నెల్లూరు జిల్లా సెప్టెంబర్ 10
వేలేరుపాడు/ఏలూరు, సెప్టెంబర్, 10 :
భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలను యుద్ధప్రాతిపదికన సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.
వేలేరుపాడు మండలంలో వరదల కారణంగా ముంపునకు గురైన తోటకూరగొమ్ము, తదితర గ్రామాలను మంగళవారం కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు.





అనంతరం వేలేరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో వరద పరిస్థితిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ భద్రాచలం వద్ద గోదావరి నది వరద ఉధృతి ఎక్కువగా ఉందని, రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన దృష్ట్యా అధికారులందరూ పూర్తి అప్రమత్తతతో ఉంది ఎక్కడా ఎటువంటి ప్రాణ నష్టం కలగకుండా లోతట్టు ప్రాంతాల ప్రజలందరినీ అత్యవసరంగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, భోజన, వసతి సదుపాయాలు కల్పించాలన్నారు. వరద ప్రభావాన్ని ప్రజలకు తెలియజేసి, వరద ముంపు ప్రాంతాలలోని ప్రజలందరూ తప్పనిసారిగా సురక్షిత ప్రాంతాలకు తరలివచ్చేలాఅధికారులుచర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వృద్దులు, చిన్నపిల్లలు, విభిన్న ప్రతిభావంతులనుసురక్షితప్రాంతాలకు తప్పనిసరిగా తరలించాలన్నారు.
గర్భిణీలను దగ్గరలోని పీహెచ్సి లలోనికి తరలించాలన్నారు. వరద నీటి కారణంగా గ్రామాల మధ్య రహదారులకు గండి పడి రాకపోకలకు అడ్డంకులు ఏర్పడిన చోట పడవల ద్వారా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. రహదారుల రాకపోకలకు వీలులేని గ్రామాలలోని ప్రతీ కుటుంబానికినిత్యావసరసరుకులనుఅందించాలన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలోని కాజ్ వే, కల్వర్టుల వద్ద వాహనాలు, ప్రజలు ఎటువంటి రాకపోకలు లేకుండా బారికేడ్లు ఏర్పాటు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటువంటిచర్యలు తీసుసుకోవాలని, అవసరమైతే సిబ్బందినిఏర్పాటుచేసిరాకపోకలనునియంత్రించాలన్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ప్రతీ గ్రామంలోనూ వరద సమయంలో సహాయక చర్యల అమలు, పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించడం జరిగిందని, సదరు సిబ్బంది పూర్తి అప్రమత్తతతో ఉండి ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలుకలగకుండాతగు చర్యలు తీసుకోవాలన్నారు.
మండల ప్రత్యేక అధికారులు వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలన్నారు .
కలెక్టర్ వెంట ఆర్డీఓ కె. అద్దయ్య , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. బాబ్జి, తహసీల్దార్, రెవిన్యూ, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.


# ఏలూరు జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు. డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్

జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 10,
ఏలూరు జిల్లా , పోలవరం నియోజవర్గం ,
కుక్కునూరు మండలం , ఉన్న గ్రామాలలో ప్రజలు అంటువ్యాధులకు గురికాకుండా చర్యలు
త్రాగునీరుగా శుద్ధ జలాలు అందించడమే లక్ష్యం
భారీ వర్షాల కారణంగా జిల్లాలో అనేక గ్రామాలు నీటమునిగి బురదమయం అవ్వడంతో జిల్లా వ్యాప్తంగా రెండు వారాలపాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా గ్రామాలలో పంచాయతీ సిబ్బంది ఏవిధంగా పారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నారో పరిశీలించడానికి మంగళవారం ఆకస్మికంగా కుక్కునూరు మండలం వచ్చారు. సందర్భంగా గ్రామంలో అనేక ప్రాంతాలు సందర్శించిన డీపీఓ



త్రాగునీటి స్కీంని పరిశీలించి దగ్గిరలో ఉన్న ప్రధాన వాల్వ్ ఛాంబర్ తనిఖీ చేసారు. చుట్టుప్రక్క ప్రాంతాలను సందర్శించి స్థానికులతో మాట్లాడుతూ ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే కాచి చలార్చిన నీరు మాత్రమే త్రాగాలని సూచించారు. ప్రజా ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని జిల్లాలో 5 వందల 47 గ్రామ పంచాయతీలలో 547 పారిశుధ్య టీంలు వేసి నిరంతరం మురుగునీటి కాల్వలు శుభ్రపర్చడం, చెత్తకుప్పలు తొలగించడం, లోతెట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్న నీటిని కచ్చా డ్రైన్స్ తీసి తొలగించడం చేస్తున్నామని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో పదిహేనవ ఆర్థిక సంఘం నిధులున్నాయని, తగినన్ని శానిటేషన్ మెటీరియల్స్ సిద్ధం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్సులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బంది పట్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కమీషనర్ పంచాయతీ రాజ్ కార్యాలయం నుంచి వచ్చిన ప్రత్యేక అధికారి వెంకట ప్రసాద్, డివిజనల్ పంచాయతీ అధికారి రాజావుల్లా, విస్తరణ అధికారి నరసింహారావు,పంచాయతీ కార్యదర్శి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని విగ్రహం దగ్గర పూజలో పాల్గొన్న నియోజక వర్గ టీడీపీ నాయకులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,10 లక్కిరెడ్డి పల్లి మండలం దప్పేపల్లి గ్రామం,గొల్లపల్లి , వీరారెడ్డి గారి పల్లిలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం దగ్గరకి ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు రాయచోటి నియోజకవర్గ టీడిపి నాయకులు శ్రీ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు, ఈ సంధర్భంగా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గ ప్రజలందరికీ గణనాథుడు మిమ్మల్ని అన్నివేళలా దీవిస్తూ. మీరు ఏ పని మొదలుపెట్టినా ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తయ్యేటట్లు చూడాలని ఆ మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ , లక్కిరెడ్డి పల్లి మండలం లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత . ఇప్పటికే మండలంలో పలు గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగింది త్వరలోనే పనులు ప్రారంభం చేస్తాం అని వచ్చే ఈ ఐదు సంవత్సరాలలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి చొరవతో సంబేపల్లి మండలంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు అలాగే గ్రామాలలో మౌలిక సదుపాయాలు గ్రామాలలో త్రాగునీటి సమస్యల పరిష్కారం చేయటమే వారి మొదటి ప్రాధన్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో టీడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తి పంటకు గులాబీ రంగు పురుగు రాకుండా తగు సూచనలు చేస్తున్న కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు డాక్టర్. రమేష్ మరియు వరప్రసాద్




జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి దొనకొండ మండలంలోని ఆరెవెళ్ల పాడు. వద్దిపాడు గ్రామాలలో పత్తి పంటను పరిశీలించిన దొనకొండ వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ. కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్. రమేష్ మరియు వరప్రసాద్. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ . వర్షాలకు పత్తి పంట ఆరోగ్యంగా ఉందని పూత. మొగ్గ. చిన్న కాయలు ఏర్పడుతున్నాయి అని ఈ దశలో పత్తికి గులాబీ రంగు పురుగు సోకి నష్టపరిచే అవకాశం ఉందని అది రాకుండా ముందు జాగ్రత్త పడాలని అదే విధంగా గులాబి రంగు పురుగు ఉధృతిని తెలుసుకున్నందుకు ఎకరాకు 10 లింగార్సిక బుట్టలని పైరుకు పైన అడుగు ఎత్తులో పెట్టాలని శాస్త్రవేత్తలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దొనకొండ వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ మరియు రైతు సేవా కేంద్రం సిబ్బంది ధనరాజు. రమేష్. ఆ గ్రామంలోని రైతులు పాల్గొనడం జరిగింది

# సోదరభావాన్ని పెంపొంచేవి గణపతి నవరాత్రులు



సెప్టెంబర్ 10 (జనసముద్రం న్యూస్ చింతపల్లి)
వినాయక చతుర్థిని పురస్కరించుకుని చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామం లో అమ్మవారి అలయం లో మంగళవారం రోజు గణనాథున్ని పూజ గుణమోని సైదులు వెంకటమ్మ గారి ఆహ్వానం మేరకు వ్యాపారా వేత్త వారికుప్పల వెంకట్రాములు మరియూ ఉజ్జిని ఏడుకొండలు రావు ఉజ్జిని నరేందర్ రావు (పోస్ట్ )గుణమోని జంగయ్య గారితో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక నిర్వహించారు ఆలయ పూజారి వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వారికుప్పల వెంకట్రాములు గారు మాట్లాడుతూ మనుషుల మధ్యన సోదర భావాన్ని పెంపొందించే ఈ నవరాత్రులను గడియ గౌరారం ప్రజలందరూ భక్తి భావంతో పూజలు జరుపుకోవాలని కోరారు. అదేవిధంగా వినాయక చవితి ఉత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలోప్రజలందరూ పూజలు చేసుకోవాలని సూచించారు. విఘ్నములు తొలగించే వినాయకుడి కృప గడియ గౌరారం ప్రజలందరిపై ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద వృద్ధి చెందాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జానీ ప్రభాకర్ శ్రీనూ యం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బుడమేరు గండ్లు ప్రాంతాన్ని పరిశీలించిన సంగా తేజస్విని



జనసముద్రం న్యూస్,
10సెప్టెంబర్,విజయవాడ.
బుడమేరు గండ్లు పూడ్చిన ప్రదేశాలను పరిశీలించేందుకు వచ్చిన సీఎం చంద్రబాబు గారిని కలిసిన తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి సంగా తేజస్విని వాల్మీకి మరియు తెలుగు మహిళలు.

# రజక యూత్ ఆధ్వర్యంలోని వినాయకుని లడ్డు వేలం 10,000రూ.లు



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 10, పల్నాడు జిల్లా,
మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.
మండలంలోని యర్రబాలెం గ్రామంలో రజక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డు వేలం వేయగా యర్రబాలెం గ్రామానికే చెందిన నలబోతుల అంజి10వేల రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు. అలాగే వినాయకుని వద్ద ఉంచిన పెన్ను, పుస్తకం 1200రూ.లకి కైవసం చేసుకున్నారు.

# విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రూ: 25 లక్షలు చెక్ అందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్
రిపోర్టర్ సెప్టెంబర్ 10
విజయవాడ/ఏలూరు: సెప్టెంబర్ 10: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.
విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రూ 25,00,000/- చెక్కు అందచేశారు.
ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆపద సమయంలో విజయవాడ వాసులకు అండగా అందరూ నిలవాలన్నారు. తన వంతుగా 25 లక్షలు అందచేసినట్లు తెలిపారు. అందరు కూడా తోచిన సహాయం చేయాలనీ సూచించారు. తదుపరి విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. అనంతరం కైకలూరు నియోజకవర్గం కలిడింది మండలం తాడినాడలోని శివాలయంలో స్థానిక శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ తోకలసిప్రత్యేక పూజలు చేశారు. స్థానిక గ్రామ ప్రజలను కలిసి వరద పరిస్థితుల గురించి చర్చించారు. గ్రామస్తులు తమకు పంటు (పడవ) కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల కూటమి ముఖ్యనాయకులతో కలిసి పాల్గొన్నారు.

# 16,500రూ.లు పలికిన గణేషుని లడ్డు



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 10, పల్నాడు, జిల్లా,
మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.
మండలంలోని యర్రబాలెం గ్రామంలో మంగమ్మ చెట్టు వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డు వేలం పాట పాడగా గ్రామానికే చెందిన అలవాల రామారావు 16,500రూ.లుకి వేలం పాటలో దక్కించుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురుజనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సత్యసాయి సంస్థల సేవలు అనిర్వచనీయమైనవి. ఐ జి జి వి జి అశోక్ కుమార్



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్
రిపోర్టర్ సెప్టెంబర్ 10
సత్యసాయి సేవా సంస్థల వారు చేసే సేవలు అనిర్వచనీయమైనవి అని ఏలూరు ఐ జి ,జి వి జి అశోక్ కుమార్ అన్నారు ఏలూరు జిల్లా నుండి విజయవాడ వరద సహాయక కార్యక్రమంలో భాగంగా సత్యసాయి సంస్థల ద్వారా పద్నాలుగు వేల లీటర్ల మినరల్ వాటర్ బాటిల్స్ పంపే కార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.
రామకృష్ణాపురము సత్యసాయి సమితి లో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడములో సత్యసాయి సంస్థలు ముందు వుంటాయి అని అన్నారు. ఈ సందర్భంగా సంస్థల జిల్లా అధ్యక్షులు కె శశి శేఖర రావు మాట్లాడుతూ ప్రార్ధించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని సత్యసాయి భోదించారని అన్నారు. విజయవాడ వరద ప్రాంతానికి ఇప్పటికే పదివేల ఆహార పొట్లాలు,అయిదు వేల లీటర్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశామన్నారు. అవి కాక ఈరోజు పదిహేడు వేల లీటర్ వాటర్ బాటిల్స్ పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె ఎల్ ఎన్ మూర్తి, వెంకటేశ్వరరావు, సోడిశెట్టిశాంత కుమార్ ,సాయిలహరి, సత్యనారాయణ, రామారావు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామాలకు ఒక్కో పంచాయతీకి లక్ష రూపాయలు



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల
రిపోర్టర్, సెప్టెంబర్ 10 ,
ఏలూరు జిల్లా, పోలవరం నియోజవర్గం లో వరదల కారణంగాదెబ్బతిన్నదాదాపు400 గ్రామపంచాయతీలకు, తన స్వార్జితం నుండి ఒక్కో పంచాయతీకి లక్ష రూపాయల చొప్పున ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ప్రకటించిన విరాళం చెక్కులు పంపిణీలో భాగంగా, పోలవరంనియోజకవర్గానికిసంబంధించి,కొయ్యలగూడెం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ జరిగిన కార్యక్రమంలో 31 గ్రామపంచాయతీలకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, తెలుగుదేశం ఇన్చార్జి బోరగం శ్రీనివాస్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ,జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ ,ఐదు మండల అధ్యక్షులు,జనసేన, టీడీపి, బీజేపీ నాయకులు సర్పంచ్ లు, సెక్రటరీ లు అధికారులు పాల్గొన్నారు.

# దోమలు బెడదతో రోగాల బాధ పడుతున్న ప్రజలు



లక్కిరెడ్డిపల్లి చిన్న సముద్రం న్యూస్ సెప్టెంబర్, 10
లక్కిరెడ్డిపల్లి మండలంలో దీన్నే పాడు గ్రామం లో బెస్తపల్లి హరిజనవాడలో బోరుమంటున్న బాధితులు మా బాధను పట్టించుకోకుండా పోతున్న పంచాయతీ అధికారులు గతంలో చెప్పిన మా ఇంటి దగ్గర వర్షపు నీరు వచ్చి పక్కింటి వాళ్ళు అడ్డలు వేసి నీరు మా ఇంటి ముందర ఆగిపోయి ఎటుపోకుండా దోమలతో మా పాప అయినా చిన్న పాప డెంగు మలేరియా జ్వరం వచ్చి చనిపోయారు కానీ మళ్లీ పక్కింటి వాళ్ళు గొడవలు కొచ్చి గట్టు వేసి అక్కడ నీరు ఇంటి లోపలికి ఆనుకుంటున్నాయి ఎంత చెప్పినా వర్షం పడితే చాలా ఇబ్బందిగా ఉంది మళ్ళీ మాకు భయంగా ఉంది మా ఇంట్లో చాలా చిన్న పిల్లలు ఉన్నారు మాకు అనారోగ్యాలతో ఇబ్బంది పడుతున్నాం దయవుంచి న్యాయం చేయాలి కోరుతున్నాను. ఎవరు పట్టించుకోలేదు దీనికి తక్షణమే స్పందించి అధికారులు ఆ కుటుంబ సభ్యులను రోగాల బాధనుండివిముక్తిచేస్తారని .అధికారులు బోరుమంటున్న కుటుంబ సభ్యులు పో పోతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహం వద్ద సందడి చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 10, పల్నాడు జిల్లా,
మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.
వినాయకుని నిమజ్జనం సందర్భంగా యర్రబాలెం గ్రామంలో టీడీపీ శ్రేణులు ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్, పరిటాలరవివిగ్రహాలవద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందడి చేశారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో పలువురు టీడీపీనాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# అశ్వారావుపేట లో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి



అశ్వారావుపేట జనసముద్రం న్యూస్ :
భూమికోసం. భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారిమణి సాయిధపోరాట యోధురాలు, మన తెలంగాణ ముద్దుబిడ్డ శ్రీమతి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) గారి 39వ వర్ధంతిని పురష్కరించుకొని,అశ్వారావుపేటమండలరజకవృత్తిదారుల సంఘము తరుపన ది. అశ్వారావుపేట పట్టణంలో మెయిన్‌రోడ్డులో సాయితేజ ప్రింటర్స్ వద్ద అశ్వారావుపేట పట్టణ రజక వృత్తిదారుల సంఘం ప్రెసిడెంట్ బుక్కూరి బుచ్చిబాబు, వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి ఆదినారాయణ, సెక్రటరి గాడిచర్ల శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి పల్లంటి రాంసాయి ల ఆధ్వర్యంలో కమిటి మెంబర్స్ గుమ్మడి అప్పన్న, తలుపుల నాగేశ్వరావు, రాయల కృష్ణ, గుమ్మడి పోలిరాజు, గుమ్మడి శ్రీనివాసరావు పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి, ఘననివాళులు అర్పించారు.

## జిల్లా మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులుగా వెంకటేష్, శేఖర్



కరీంనగర్(జనసముద్రం న్యూస్):
తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా చొప్పదండి మండల కేంద్రానికి చెందిన పిట్టల వెంకటేష్ నూనె శేఖర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు మత్స్య కార్మికసంగం (టిఎంకెఎంకెఎస్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి లేల్లెల బాలకృష్ణ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్లో జరిగిన జిల్లా జనరల్ బాడీ ఎలక్షన్ లో ఎన్నికైనట్లుగా తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు మత్స్య కార్మికుల సంగం జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు పిట్టల వెంకటేష్ నూనె శేఖర్ లు తెలిపారు. ఈ సందర్భంగా చొప్పదండి ముదిరాజ్ సంఘం మత్స్యకారులు తమ చెరువులు కుంటలు కబ్జాలకు గురవుతున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన హైడ్రాను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లెల బాలకృష్ణను కోరారు. ఎన్నికైన జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు వెంకటేష్ శేఖర్ లు మాట్లాడుతూ.. జిల్లాలో తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘాన్ని మరింత బలోపేతం చేసి మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రస్థాయికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణకు జిల్లాలోని మత్స్యకారులు కార్మికులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పిట్టల సంపత్ ఘనవేణి లచ్చయ్య తామర మల్లేశం నరసయ్య బినవేని మల్లేశం అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు వినాయక నిమజ్జనానికి పెద్ద చెరువు పరిశీలించిన చైర్మన్..





జనసముద్రం న్యూస్)జిల్లా ప్రతినిధి
భువనగిరి పట్టణంలోని స్థానిక చెరువు కట్ట వద్ద 16వ వినాయక నిమజ్జన కార్యక్రమాలను పురస్కరించుకొని చైర్ పర్సన్ శ్రీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ మరియు శ్రీయుత మున్సిపల్ కమిషనర్ శ్రీ పి.రామాంజుల రెడ్డి చెరువు కట్టను సందర్శించి చేయవలసిన ఏర్పాట్లు అనగా రోడ్ ఫార్మేషన్, లైట్లు, క్రేన్లు, లోతట్టు ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా బ్యారికేడింగ్, సూచిక బోర్డులు తదితర ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇటి కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీ జిట్టా వేణుగోపాల్ రెడ్డి , వినాయక ఉత్సవ సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

### 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర సామాగ్రి అందజేసిన సమ్మి గౌడ్



మహబూబాబాద్ జిల్లా
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10
మహబూబా జిల్లా కేసముద్రం మండలం పట్టణం జమలాపురం గ్రామం కి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది ఈదుల ప్రభాకర్ తండ్రి ఈదుల కొమురయ్య మృతిచెందాగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి కుటుంబ సభ్యులు మృతుని భార్య పద్మ,కుమారులు ప్రభాకర్, యాకన్న,వెంకటేష్, కూతురు రజితలను పరామర్శించి మృతుడు కొమురయ్య దశదినకర్మకు 50 కేజీల బియ్యం,నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. ఉప్పరపల్లి – కేసముద్రం మండలం ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి కంచె వెంకన్న కుటుంబానికి పరామర్శ కంచ వీరయ్య మరణం బాధాకరం–సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్
ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కంచ వీరయ్య మరణించిగా వారి ఇంటికి వెళ్లి వారి కుమారులు ఎం సిపిఐ యు జిల్లా పార్టీ కార్యదర్శి కంచ వెంకన్న, బీరయ్యలను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించి,మా సహాయ సహకారాలు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉంటాయని అన్నారు...
ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, సాయి గౌడ్, కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు బాలు, విజయ్,భూక్య,ఎల్ఐసి ఉప్పలయ్య,పబ్బతి సారంగం,చాగంటి రాము,ఎటురోజు సత్యనారాయణ,ఆవులబాబు,తండశ్రీను, దుష్యంత్, పవన్,సంజు, నితిన్,కళ్యాణ్, దేవా ఆకాష్,సిద్ధు,విజయ్, ప్రశాంత్,శ్రీకాంత్,బాలాజీ,చిన్ని,సిద్దు శివాజీ,కిట్టు,సురేష్, కళ్యాణ్,నవీన్,బాబు,బిక్షపతి,లావణ్య,పద్మ, రమ,మణి, రాజా,బాబురావు వెంకటమ్మ వెంకటయ్య,చిట్టి తదితరులు పాల్గొన్నారు...

## ఎస్సై ఆరోగ్యాన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అంతర్జాతీయ క్రీడాకారుల అంబాల ప్రభాకర్ (ప్రభు)




జనసముద్రం న్యూస్ జమ్మికుంట సెప్టెంబర్ 10:
జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన జాతీయ క్రీడాకారులు ఎస్సై ఆరోగ్యాన్ని మర్యాద పూర్వకంగా పోలీస్ స్టేషన్ లో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా అంతర్జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ... మండలంలోని ప్రజలు ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా..వివాదాలకు తావివ్వకుండా శాంతి భద్రతలు కాపాడుతూ, అన్యాయం జరిగిన ప్రజలు వస్తే వారి సమస్యను తెలుసుకొని తక్షణమే పరిష్కారం చూపాలని కోరారు.సబ్ ఇన్స్పెక్టర్ ఆరోగ్యం రాష్ట్ర జాతీయ క్రీడలలో పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి ఆయన పుట్టిన నేలకు గొప్ప పేరు తీసుకువచ్చిన గొప్ప మానవతా వాది అని కొనియాడారు.
ఆయన జమ్మికుంట పోలీస్ స్టేషన్ కి రావడం ఈ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులకు ఆదర్శమని తెలిపారు.
జమ్మికుంట మండలంలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు (యువత)ఎలాంటి దురాలవాట్లకు అలవాటు పడకుండా తన క్రీడా నైపుణ్యాన్ని అందిస్తూ గొప్ప గొప్ప క్రీడాకారులను తయారు చేస్తూ ఈ ప్రాంతానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు దొడ్డ కుమారస్వామి, దొడ్డే శ్రీనివాస్, మేకల శివ, నారాయణ, అంబాల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూర్... "గంగరాజు పోడు ఎస్టీ కాలనీ"... అంటే అంత అలుసా...!!

- ఆరు రోజుల నుండి.. 150 కుటుంబాలకు.. తాగడానికి నీళ్లు లేవు అంటే...!! అధికారులు మాపై కన్న ఎర్ర చేస్తున్నారు...!!
- అయ్యా.. అన్నమయ్య జిల్లా కలెక్టర్ వారు, సమయం ఉంటే మా గ్రామాన్ని సందర్శించి..



అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్
సెప్టెంబర్ 10 జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైల్వే కోడూరు మండలం, గంగరాజు పోడు ఎస్టి కాలనీ.. దాదాపుగా 150 ఇండ్లు కలిగి ఉన్నారు, ఆ కాలనీకి మోటర్లు కాలిపోయి ఐదు రోజులు అయింది, ఈ ఐదు రోజుల్లో పది తుళ్ళు కంప్లైంట్ ఇస్తే నిన్నటికి ఒక్క మోటరు బిగించారు, ఆ మోటర్ లో నీళ్లు కూడా బురదలు వస్తున్నాయి ఊరులోని రెండు మోటర్లు ఉంటే రెండింటిలో కూడా బురదలే వస్తాయి మా గ్రామ ప్రజలు అందరము ఊరు బయట దాదాపుగా ఒకటిన్నర కిలోమీటర్ నుంచి రైతు పొలంలో నుండి నీళ్లు తీసుకొచ్చుకోవాల్సి వస్తున్నది, కానీ మా ఊరు సర్పంచికి, మరియు పంచాయతీ సెక్రెటరీ కి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం కు, కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోవడం లేదు.... "మమ్మల్ని చూస్తే కన్ను ఎర్ర చేస్తున్నారు"...!!అయినను మా ఎస్టీ కాలనీ ఆడవారు పడుతున్న బాధను చూసి వాళ్ళ వద్దకు తిరుగుతూనే ఉంటే ఒక్క మోటర్ ని రిపేర్ చేసి బిగించారు, ఆ మోటర్ లో కూడా కాళ్లు కడుక్కోవడానికి కూడా పనికిరాని విధంగా బురదలు వస్తున్నాయి, దయచేసి మాకు మంచి నీటి సౌకర్యాలు చూపించండి కలెక్టర్ వారు.. మా గ్రామంలో 150 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి ప్రతి ఒక్కరము రైతుల పొలాల్లో పనులు చేసుకుని బ్రతకాలి... లేనియెడల మాకు జీవనాధారం లేదు. నీళ్ల కోసము వారం నుండి గ్రామంలో ఎవరము పనులకు పోకుండా ఒకటిన్నర కిలోమీటర్ దూరం నుండి నీళ్లు తెచ్చుకోవడానికి మాకు టైం సరిపోతుంది కానీ పనులు చేసుకునడానికి మాకు సమయం లేకుండా పోయింది. దయచేసి అన్నమయ్య జిల్లా కలెక్టర్ వారు, మరియు రాజంపేట ఆర్డిఓ వారు, రైల్వే కోడూర్ ఎండిఓ వారు, ఆర్డబ్ల్యూఎస్ వారు, గ్రామపంచాయతీ సర్పంచ్ వారు, రాజకీయ నాయకులారా... మాకు తాగడానికి గుక్కుడు మంచినీళ్ల ఇవ్వండి బాబు అంటూ గోడోమని కన్నీటిపర్వంతో వాళ్ల బాధలని విలేకరుల సమక్షంలో చెప్పుకొనుచున్నారు... దయచేసి కలెక్టర్ వారు సమయం ఉంటే మా గ్రామాన్ని సందర్శించండి అయ్యా అంటూ గ్రామస్తులు వాపోతున్నారు...

## మా డిగ్రీ కళాశాల మాకే కావాలి:బీజేవైఎం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా







యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.10
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి:–భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ అధ్యక్షతన మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడ్డ తరగతుల పురుషుల డిగ్రీ గురుకుల కళాశాల తరలించే ప్రయత్నాన్ని మానుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా చేసి క్యాంప్ ఆఫీస్ గేటు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉర్కూరి అశోక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే ప్రభుత్వ వెనుకబడిన తరగతుల పురుషుల డిగ్రీ గురుకుల కళాశాలను తరలించడం మానుకోవాలని యువ మోర్చా కార్యకర్తలు గత కొద్దిరోజులుగా ఉద్యమాలు చేస్తున్న స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం శోచనీయమని ఆయన అన్నారు.ఈ జిల్లాకు కేటాయించిన కళాశాలను మరో జిల్లాకు ఎందుకు తరలిస్తున్నారు ? కళాశాలను తలరిస్తుంటే స్థానిక ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఏం చేస్తున్నారు.తేవడం చేత కాకపోయినా ఉన్న వీటినిపరిరక్షించుకోవడంవారి బాధ్యత కాదా,వెంటనే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించాలి కళాశాలనితరలించకుండాఆపడానికిప్రయత్నించాలి. ప్రయత్నించడంలో భారతీయ జనతా పార్టీ పూర్తి సహకారంఅందిస్తుందనిఆయన అన్నారు.లేనియెడల కాంగ్రెస్‌ప్రజాప్రతినిధులు ఎక్కడికక్కడ అడ్డుకోవాలని ఆయనకార్యకర్తలకుపిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఓబీసీమోర్చాజిల్లాఅధ్యక్షులు దుర్గపతి లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ మనకు కేటాయించిన బీసీ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలనురంగారెడ్డిజిల్లా మహేశ్వరంనియోజకవర్గంకందుకూరుమండలానికి తరలించడంమానుకోవాలి.
అక్కడగతమూడుసంవత్సరాలుగా 140 మంది అడ్మిషన్ పొందారు అవసరం ఉంటే అక్కడి కళాశాలని ఇక్కడికి తీసుకురావాలని ఆయన ప్రజాప్రతిని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా ఓబిసి మోర్చా నాయకులు అచ్చయ్య,శ్రీనివాస్‌నాయక్,దయ్యాలకుమారస్వామి, కమిటికారికృష్ణ,భువనగిరిసదాఆనందంగౌడ్,ముక్కర్ల గణేష్,తంగళ్ళపల్లిగిరిధరచారి,పల్లెపాట వేణుగోపాల్,మంగునరసింహారావు,బట్టుక్రాంతి,మేకల పాండు,రేగురి అమరేందర్,కూరపాటి శ్రవణ్, మహేష్ గౌడ్,బుంగమట్ల మహేష్,దుసరి శ్రీకాంత్ గౌడ్,వర్రె మల్లేష్,మచ్చ శ్రీకాంత్,బిక్షపతి,సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారు మా సమస్యలు పరిష్కరించండి

## అశ్వారావుపేట గ్రామపంచాయతీ కార్మికుల ఆవేదన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ



అశ్వారావుపేట జనస ముద్రం న్యూస్ :
30 సంవత్సరాలకు పైగా పంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్నా చాలీచాలని జీతాలతో బ్రతుకు వెలదీస్తున్నామని, ఎంత కష్టపడి పనిచేసిన నెలకు 8500 జీతం మాత్రమే ఇస్తున్నారని, ఈ మధ్యకాలంలో 1000 రూపాయలు పెంచామన్నారు కానీ ఆ జీతం ఇవ్వడం లేదని, ఆదివారం కూడా సెలవు లేకుండా పని చేయాల్సి వస్తుందని, అనారోగ్యానికి గురై సెలవు పెడితే జీతం కటింగ్ చేస్తున్నారని, ఎన్ని ప్రభుత్వాలు మారినా మా రాతలు బతుకులు మాత్రం మారడం లేదని, కనీసం మమ్ములను మనుషులుగా కూడా గుర్తించడం లేదని, మీరైనా మా సమస్యలను పట్టించుకోని పరిష్కారంచేయాలనిఅశ్వారావుపేటగ్రామపంచాయతీ కార్మికులు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు మొరపెట్టుకున్నారు. అశ్వారావుపేట పర్యటనలో ఉన్నఎమ్మెల్యే జారే ఆదినారాయణను మార్గమధ్యంలో కారు ఆపి గ్రామపంచాయతీ కార్మికులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. వెంటనే ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జిల్లా పంచాయతీ అధికారికి ఫోన్ చేసి అశ్వారావుపేట గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలనికోరగాజిల్లాపంచాయతీఅధికారి పరిష్కారం అయ్యే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ మీరు ప్రజల కోసం కష్టపడి పని చేస్తున్నారని, మీ వివరాలు సేకరించి మన పరిధిలో ఏ సమస్యలు పరిష్కారం చేయవచ్చో చూస్తానని, మన పరిధిలో లేనివి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ ద్వారా తెలియజేస్తానని, మరలా ఒకసారి మీ వద్దకు వచ్చి మాట్లాడతానని, మీ సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మి కులు పాల్గొన్నారు.


## బజరంగ్ వ్యాయాంశాల వద్ద అన్న దానం





జనసముద్రం జిల్లా ప్రతినిధి:
భువనగిరి పట్టణం లోని స్థానిక గంజ్ మార్కెట్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ప్రతి రోజు అన్న దాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న దాన కార్యక్రమం పాల్గున్నారు ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు గోరింకల శివశంకర్ ముత్యాల లక్ష్మీనారాయణ సరగడ్డ రాము సరగడ సీతారాం రెడ్డి రంగా కృష్ణ పిట్టల బాలరాజ్ సరగడ్డ అమర్ గోమారు ఎల్లారెడ్డి సరగడ్డ కరణ్. భాస్కర్ వెంకటేష్ ఆంజనేయులు అన్నదాన కార్యక్రమం భాస్కర్ శ్రీకాంత్ అన్నదాన కార్యక్రమం జరిగింది.

## రైతు రుణమాఫీ చేయాలని పూర్తిచేయాలని ఆందోళన :– బిజెపి



జన్నారం రిపోర్టర్
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10
రైతు రుణమాఫీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని బిజెపి జన్నారం మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ నీ పూర్తి చేసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిజెపి జన్నారం మండల నాయకులు మంగళవారం రోజున జన్నారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దీక్ష చేపట్టారు. రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## నాగర్ కర్నూలు జిల్లా ఆవంచ గ్రామం లోవేంచేసియున్న తొలి వేలుపు పురాతన ఏకశిలా గణపతి దేవాలయాన్ని అభివృద్ధి చేయండి.

### తెలంగాణ కాణిపాకంలా అభివృద్ధి చెందుతుంది.



జనసముద్రం సెప్టెంబర్ 10 బ్యూరో చీఫ్ :
తెలంగాణలో9 వ శతాబ్దానికి చెందిన 30 అడుగుల ఎత్తు 15 అడుగుల వెడల్పుతో చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఏకశిలా గణేషుని విగ్రహం మన తెలంగాణలో ఉండడం తెలంగాణ ప్రజల అదృష్టంగా ప్రజలు భావిస్తున్నారు.దేశంలో అతిపెద్ద వినాయకుని విగ్రహం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఆవంచ గ్రామంలో వేంచేసి ఉండడం వల్లతెలంగాణ ప్రసిద్ధి కెక్కుతుందని ఈ ప్రాంత ప్రజలు అభిప్రాయపడుతున్నారు..క్రీ, శ1140 లో రూపొందిన ఈ ఏకశిలా గణపతి విగ్రహాన్ని ఆ రోజుల్లోనే అనేకమంది భక్తులు గణేష్ మహారాజును దర్శించుకునే వారని నూతన తెలంగాణ చరిత్ర బృందం ప్రముఖులు పేర్కొంటున్నారు.తొలివేలుపుప్రధమపూజ్యుడు ఆవంచలో వేంచేసి యున్న వరసిద్ధి వినాయకునికి తెలంగాణ ప్రభుత్వంఅత్యున్నత దేవాలయం నిర్మించాలని తద్వారా ఆవంచ మరో కాణిపాకం లా విరాజిల్లుతుందని తెలంగాణ ప్రజలు తెలియజేస్తున్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# వినాయక మండపాల నిర్వహకులకు సూచనలు చేసిన చొప్పదండి సీఐ



చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండి పోలీసు వారి ఆద్వర్యంలో వినాయక చవితి సందర్భంగా గ్రామాలలో మరియు చొప్పదండి పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా నిర్వాహకులకు కొన్ని సూచనలు చేశారు. వీటిలో ముఖ్యంగా వినాయక మండపానికి దగ్గరలో విద్యుత్తు సరఫరా చేసే వైర్లు ఉంటాయి కనుక వర్షం పడుతున్నప్పుడు ఇనుప పైపులు మండపాలకు ఉండటం వలన కరెంట్ షాక్ కొట్టే అవకాశం ఉన్నందున ముందుగానే చెక్ చేసుకుని జాగ్రత్తలు తీసుకుంటూ మండపలను మెయింటైన్ చేయాలని తెలియచేసారు. అదేవిధంగా మండపాలకు వచ్చే స్త్రీలు యువతులు చిన్నపిల్లలు ఇబ్బందులు పడకుండా భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు సమర్పించే వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లే సమయంలో దారి మధ్యలో విద్యుత్ వైర్లకు తగిలే ప్రమాదం ఉన్నంతవ తగిన జాగ్రత్తలు పాటించాలని, కాలువలు చెరువుల వద్ద నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటిస్తూ ఊరేగింపు చేయాలని ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎస్ ఐ అనుష పోలీస్ సిబ్బంది వినాయక మండపాలు నిర్వాహకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన పొట్టోల శ్యామ్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.10, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్:-తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్‌కమిటీ నూతన అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్.వారితోపాటు పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డంబాలక్రిష్ణ గౌడ్ ఉన్నారు.అనంతరం వారిని శాలువాతో సత్కరించి,పుష్పగుచ్చం అందజేశారు.

## ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ



జన సముద్రం న్యూస్ భీమారం: భీమారంగ్రామపంచాయతీపరిధిలోమంగళవారం రోజున ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ కి పలు సూచనలు చేశారు పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపడుతూ నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని వారిని ఆదేశించారు వారి వెంట పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి ఉన్నారు

## తులం బంగారం అందజేస్తాం :

### కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే : బొజ్జు పటేల్




జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10

పెళ్లి చేసుకున్న పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ పథకం ఒక వరమని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.మంగళవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.

పేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో దోహద పడుతుందన్నారు.

ఈ పథకం వల్ల అనేక మందికి లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందజేస్తుందని తెలిపారు.పేదల సంక్షేమ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపిట వేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థినీలకు హెల్ప్ లైన్ నంబర్లు , పోక్సో చట్టాలపై అవగాహన







జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 10 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి జిల్లాలోని రంగంపల్లి మైనారిటీ కళాశాల నందు మంగళవారం రోజు పెద్దపల్లి జిల్లా మహిళా సాదికరిత కేంద్రం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాదికరిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్, చెంద్రు.స్వప్న, పైనాన్స్ లిటరసీ,సేరు. సంధ్యా రాణి మాట్లాడుతూ ఆడపిల్లల పై అఘయిత్యాలు రోజు రోజుకీ పెరిగి పోతున్నాయని,ఆడపిల్లలుచాల జాగ్రతగా ఉండాలని వారి భద్రత కొరకై ప్రభుత్వం సఖి కేంద్రం, భరోసా,షి టిం వంటి భద్రత కేంద్రాలు ఏర్పాటు చేసారని, వివరించారు అలగే పిల్లల కోసం ప్రత్యేక మైన హెల్ప్ లైన్ నంబర్ 1098 ఉన్నదని, పోక్సో చట్టం 2013 పై అవగాహన కల్పించారు. మహిళా హెల్ప్ లైన్ 181,సైబర్ క్రైం 1930,సినీయర్ సిటిజన్ నంబర్ 14567 వంటి హెల్ప్ లైన్ నంబర్ల గురించి వివరించారు ఉన్నత విద్యా విదానం స్కాలర్ షిప్ ల గురించి మాట్లాడినారు, అనంతరం కమాన్ రోడ్ ఎం. పి. పి .ఎస్ పాటశాల కి హాజరై అక్కడి పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి వివరించారు

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ : భాగ్యలక్ష్మీ ,ఇంచార్జ్ : శ్రీ లక్ష్మీ, ఎమ్ పి పి ఎస్ హెడ్ మాస్టర్: మనోహర్ రావ్, షి టిం ఇంచార్జ్, ఎ ఎస్ ఐ : మల్లన్న, షిటిం సభ్యులు: స్నేహలత, సంతోష్,భరోసా కో ఆర్డినేటర్: అశ్రీత,ఉపాద్యయులు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న దానం





జనసముద్రం జిల్లా ప్రతినిధి: భువనగిరి పట్టణంలో ని స్థానిక ప్రగతి నగర్ వీరా శివాజీ యూత్ వద్ద గుర్రాల లక్ష్మయ్య లక్ష్మమ్మ గారి జ్ఞాపకార్థంగా గుర్రాల ఫౌండేషన్ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్ సంతోష గారి ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ముఖ్య అతిగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తో అన్ని దానలకన్నా అన్న దానం గొప్పది అని తెలిపారు ఈ కార్యక్రమం నిర్వహించిన గుర్రాల ఫౌండేషన్ వారికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమం లో దేవరకొండ నరసింహ స్వామి. నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి. సభర్కర్ వెంకటేష్. సతీష్. గోమారి మైపాల్ రెడ్డి. బాను సాయి తదితరులు పాల్గున్నారు.

## విఘ్నేశ్వరుడికి ఝున్సీమ్మ చిరు కానుక



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10 ఉప్పరగూడెంగ్రామంలోనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారి, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ.రాజేందర్ రెడ్డి గారి ఆదేశాలను సారం గ్రామ యూత్ అధ్యక్షులు ముసుకు శోభన్ గారి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి గణపతి మండపానికి వెళ్లి వారు పంపిన చిరుకానుకను అందించడం జరిగింది

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు దుంపల కుమారస్వామి, మాజీ సర్పంచ్ దుంపల రామానుజం,గ్రామ సీనియర్ నాయకులు దుంపల అశోక్, సోమవెంకటేశం, చిదిమిళ్ళ మల్లయ్య, పెంతల సంజీవ, గొట్టుకుల అశోక్, సోషల్ మీడియా అధ్యక్షులు శ్రీరామ్ సాంబయ్య, మహిళా అధ్యక్షురాలు ముసుకు కవిత యూత్ నాయకులు నీలం విక్కి, చాంద్ పాషా, దుంపల ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి.

### -సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి.



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 10:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండలంలోని ముష్టికుంట్ల రైతువేదికలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సన్నాహక సమావేశాన్ని సిపిఐ గ్రామ నాయకులు కొంగర భాస్కరరావు అధ్యక్షతన మంగళవారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 11 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను మండలంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 11న ముష్టికుంట్ల గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో వారోత్సవాలను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ములు జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాలలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్లు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల ప్రారంభ సభకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం



జనసముద్రం న్యూస్ ,పినపాక, సెప్టెంబర్ 10. భద్రాద్రికొత్తగూడెం, పినపాక మండలం లోని గోపాలరావుపేట గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త దొడ్డ రామారావు అనారోగ్యంతో సోమవారం రాత్రి చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం వారి స్వగృహానికి వెళ్లి రామారావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని దొడ్డ రామారావు మరణం తీరనిలోటని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, సోషల్ మీడియా వారియర్ అచ్చా నవీన్, నవాతి శ్రీను, ఉడుముల రవీందర్ రెడ్డి, కొంపెల్లి నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ మహిళ చాకలి ఐలమ్మ




మంచిర్యాల ప్రతినిధి జనసముద్రం సెప్టెంబర్ 10

చాకలిఐలమ్మనుఅందరూ ఆదర్శంగా తీసుకోవాలి అని దండ పెళ్లి మండలంలోనిగుడి రేవు పాఠశాలలో మంగళవారం నాడు ఘనంగా చాకలిఐలమ్మవర్థంతినినిర్వహించడం జరిగింది

,పాఠశాల హెచ్ఎం బుచ్చయ్య మాట్లాడుతూ పేద తరగతికి చెందిన ప్రజల కొరకు పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ ,పేద ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ గురించి విద్యార్థులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా పాస్టర్ ఫెలోషిప్ మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10

మహబూబాబాద్ జిల్లాలో పెనుగొండ క్రాస్ చర్చ్ లో స్థానిక పాస్టర్ బిషప్ డి లాల్ సింగ్ నాయక్ అధ్యక్షతన నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది అధ్యక్షులుగా బిషప్ డి లాల్ సింగ్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గారెవరెండ్‌జి జేమ్స్ రాందాస్ ఉపాధ్యక్షులుగా రెవరెండ్ బి మోతిలాల్ ,సెక్రటరీగా రెవరెండ్ డి లాలు నాయక్ జాయింట్ సెక్రెటరీ గా రెవరెండ్ జె వీరన్న , ట్రెజరర్ గా పాస్టర్ బి రమేష్ నాయక్ పెద్దలు మరియు సలహాదారులు గా రెవరెండ్ బి మంగీలాల్ రెవరెండ్ జి జెర్మియా ,రెవరెండ్ జి బుచ్చన్న , పాస్టర్ మోషే , పాస్టర్ రాజుగారు ,పాస్టర్ జి బద్య , పాస్టర్ విక్టర్ పాల్ ,పాస్టర్ స్టాలిన్ , పాస్టర్ రామ్ సింగ్ , పాస్టర్ శీను పాస్టర్ మార్క్ రాజ్ , పాస్టర్ లాలు , పాస్టర్ పండరినాథ్ , పాస్టర్ అమర్ సింగ్ , పాస్టర్ రమేష్ , పాస్టర్ భద్ర సింగ్ , బిషప్ మల్సూర్ నాయక్ , 18 మండలాల అధ్యక్షులు సమక్షంలో ఈ కమిటీ వేయడం జరిగింది దేవుని నామానికి మహిమ కలుగును గాక

## 12 13 15 వార్డులలో వినాయకుని విగ్రహాలను దర్శించుకుని పూజలు సమర్పించుకున్న అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10 మహబూబాబాద్ పట్టణంలోని వివిధ వార్డులలో 13వ వార్డు వేల్పుల సత్యం నగర్ కాలనీ, 15వ వార్డు సుందరయ్య నగర్ తండా, 12వ వార్డు అంబేద్కర్ కాలనీవారి పిలుపు మేరకు వినాయకుని విగ్రహాలను దర్శించుకుని పూజలు సమర్పించుకున్న అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు వేమ్మెట్టి వీరేందర్ ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షులు మాందాటి శ్రీనువాస్ ఆవుల సతీష్

టి పి సి సి ఓబీసీ కోఆర్డినేటర్ పింఢ్రాల రామదాసు బండారి చిరంజీవి వీరన్న బోడ రాము గుగులోతు సతీష్ హరి శ్రీను ఆకుల సంతోష్ బిజిని రమేష్ బుర్ర వెంకన్న అప్పల నరేష్ బిజినీ అనిల్ నలమాస రవీందర్ ఆకుల రాజు పెద్ద బోయిన అనిల్ కాడబోయిన కుమార్ దేవన బోయిన శ్రీకాంత్ కొమ్ము సంతోష్ కొమ్ము వినోద్ ఇరగదిండా నవీన్ అప్పల కోటేష్ పిడుగు మహేష్ కాడబోయిన వెంకటేష్ ఎలుక సతీష్ రాజేష్ గొడుగు బద్రి కొండ సందీప్ దేవులపల్లి సందీప్ గోడుగు సాయి చేన్నబోయిన చరణ్ తదితరులు పాల్గొన్నారు

## అశ్వారావుపేటలో హరితహారం లక్ష్యం హరీ!

- పోస్ట్ ఆఫీస్ రోడ్ లో చెట్లను నరికింది ఎవరు?
- పంచాయతీ అధికారులు ఏం చేస్తున్నట్లు?
- నీడనిచ్చే చెట్లను నరకడం ఏంటంటూ ప్రజలు ఆవేదన!
- తగు చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు!



అశ్వారావుపేట జనసముద్రం న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెట్లని పెంచాలి, ప్రకృతిని కాపాడాలని కోట్ల రూపాయలు వెచ్చిస్తుంటే, చెట్లను పెంచడం మాట దేవుడెరుగు కానీ ఎంతో ఆహ్లాదాన్ని పంచే చెట్లను దేనికి ఆటంకం లేకపోయినప్పటికీ కొందరు నరికి వేతకు పాల్పడుతున్నారు. నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో పోస్ట్ ఆఫీస్ రోడ్ లో పోస్ట్ ఆఫీస్ ఎదురుగా రోడ్డు వెంబడి కానుగ చెట్లు ఎంతో ఆహ్లాదాన్ని పంచుతూ పోస్ట్ ఆఫీస్ కు వచ్చిపోయే వారికి నీడనిచ్చే చెట్లుగా ఎంతో పేరు గాంచాయి. కానీ అటువంటిచెట్లను నిర్దాక్షిణ్యంగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండానరికివేయడంపట్లప్రజలుమండిపడుతున్నారు. ఎంతో చక్కని నీడనిచ్చే కానుగ చెట్లు ఎవరికి ఆటంకం లేకపోయినా కావాలనే దురుద్దేశంతో నరికి వేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు. రోడ్డు వెంబడి చెట్లు ఇంటి పరిసరాలకు అడ్డువస్తే అటువైపుగా ఉన్న కొమ్మలు మాత్రం నరికే వారు. అందువల్ల చెట్టుకి ఇబ్బంది ఉండేది కాదు. కానీ ఏ ఉద్దేశంతో నరికి వేశారో కానీ ఇది మాత్రం చాలా దారుణమైన పరిస్థితి అంటూ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. అయినా రోడ్డు వెంబడి చెట్లు నరకాలంటే గ్రామపంచాయతీ అనుమతులు తీసుకోవాల్సిఉండగా,ఎటువంటి అనుమతులు లేకుండానే చెట్లను నరికి వేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకొని రోడ్డు వెంబడి కానుగ చెట్లను నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అశ్వారావుపేట ప్రజలు కోరుతున్నారు.

## కబ్జాదారుల నుండి చెరువులను పరిరక్షించాలని రాష్ట్ర ఫిషరీస్ కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మెన్ గారికి వినతి పత్రం అందజేత



మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్10(జన సముద్రం) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పట్టణంలో మరియు ఆయా గ్రామాల్లో చెరువులు పూర్తిగా కబ్జాకు గురయ్యాయని వాటిని త్వరిత గతిన కబ్జాల నుండి విడిపించి, అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ నేడు హైదారాబాద్ లోని మసబ్ ట్యాంక్ లోని మత్స్య భవన్లో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మెన్ శ్రీ మెట్టు సాయి కుమార్ గారిని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది అని కోడి సృజన్ తెలుపడం జరిగింది

అనంతరం చైర్మెన్ మెట్టు సాయి కుమార్ గారు స్పందిస్తూ అతి త్వరలో అట్టి చెరువులపై అధికారులతో సర్వే చేపించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని అన్నారు

## గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏసిపి



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.10, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హనుమాన్ వాడలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద భువనగిరి ఏసిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఆయనకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భువనగిరి ఏసిపి మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుతాడి సురేష్ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram